www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | ఆదివారం 13, జులై 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 270 | పేజీలు: 08 | వెల: 5/

## కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

- కాంగ్రెస్ ప్రభుత్వ చారిత్రక నిర్ణయాలు
- వీటిని అభినందించలేకపోతున్న బిఆర్ఎస్
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



హైదరాబాద్,జూలై12 (వార్త వేదిక సూర్య): కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కీలకమైన ఈ నిర్ణయాలను అభినందించేందుకు కూడా భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్‌కు మనసు రావడం లేదని విమర్శించారు. హైదరాబాద్‌లో

మిగతా 2లో..

## రాహుల్‌గాంధీ మాట
# మాకు శిలాశాసనం

- మోదీని తెలంగాణ బీజేపీ మంత్రులు ప్రశ్నించాలి
- 2029 ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లే ప్రధాన అజెండా కావాలి
- తెలంగాణ నిర్ణయం దేశాన్ని ప్రభావితం చేసింది
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసమే స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా
- స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకువచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలియజేసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్,ఇతర నాయకులు
- కార్యక్రమంలో పాల్గొన్న పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి



హైదరాబాద్,జూలై 12 (వార్త వేదిక సూర్య): 100 ఏళ్ల బీసీల ఆకాంక్షను రాహుల్ గాంధీ,ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నెరవేర్చింది. బీసీ రిజర్వేషన్లు గొప్ప కార్యక్రమం. ఆనాడు దళితులు, వెనుకబడిన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు కల్పించింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చింది.
కులగణన చేస్తామని రాహుల్ గాంధీ తన భారత్ జోడో యాత్రలో స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ మాట మాకు శిలాశాసనం. నాయకుడు మాట ఇస్తే దాన్ని నేరవేర్చాల్సిన బాధ్యత నాది, మా పీసీసీ అధ్యక్షుడిది. కులగణన పైన ఎన్నో అవాంతరాలు వచ్చినా వాటిని అధిగమించాం. యేడాదిలో పూర్తి పారదర్శకంగా , పక్కా గా కులగణన పూర్తి చేశాం. ఫిబ్రవరి 4 ని సామాజిక న్యాయ దినోత్సవం గా ప్రకటించుకున్నాం. అసెంబ్లీతో పాటు అన్ని వర్గాలతో కులగణన పైన చర్చించాం.. అందరి అభిప్రాయాలను తీసుకున్నాం. రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే తెలంగాణ మోడల్ లో కులగణన చేయాలని దేశమంతా చెబుతున్నారు. కులగణన కు మేం వ్యతిరేకమని బీజేపీ గతంలో సుప్రీంకోర్టు లో అఫిడవిట్ దాఖలు చేసింది.

మిగతా 2లో..

## తెలంగాణ నడ్డి విరుస్తున్న
# 'అధిక వడ్డీలు'!

- ఆదాయంలో అధికభాగం వడ్డీల చెల్లింపులకు ఖర్చు
- రుణాలపైన వడ్డీ తగ్గించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాం
- మౌలిక సదుపాయాల కల్పనపైనా దృష్టి
- యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యం
- ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, జులై 12 (వార్త వేదిక సూర్య): సీఎం రేవంత్ రెడ్డిని జూబ్లీ హిల్స్ నివాసంలో మర్యాద పూర్వకంగా ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ ఎస్.మహేంద్ర దేవ్ శనివారం కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకువెళ్లే అంశంపై చర్చించారు. సమాఖ్య

మిగతా 2లో..

## దేశంలో తెలంగాణ కులగణన బెస్ట్ మోడల్

- బీసీ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి
- స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకువచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలియజేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు,పార్టీ బీసీ నేతలు
- కార్యక్రమంలో పాల్గొన్న పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు కొండా సురేఖ,జూపల్లి కృష్ణారావు



హైదరాబాద్, జులై 12 (వార్త వేదిక సూర్య): కులగణన చాలా పకడ్బందీగా చేశాం. వ్యక్తులు స్వయంగా తమ వివరాలను డిక్లేర్ చేశారు.

మిగతా 2లో..

## నేడు ఉజ్జయిని మహంకాళి బోనాలు

- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- నేడు పట్టువస్త్రాలు సమర్పించనున్న సిఎం రేవంత్

హైదరాబాద్,జులై 12 (వార్త వేదిక సూర్య): తెలంగాణలో బోనాల జాతర అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. ఇప్పటికే గోల్కొండ బోనాలు ముగియగా సికింద్రాబాద్ లష్కర్ బోనాల జాతర నిర్వహించేందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆదివారం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలు జరగనున్నాయి. ప్రభుత్వం తరఫున సీఎం రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. లక్షలాది మంది భక్తులు తరలి వచ్చే అవకాశంతో అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు

మిగతా 2లో..




## న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నది

- చేసే వృత్తిని, చేసే పనిని ప్రేమించగలగాలి
- కోర్టు తీర్పులపై సమగ్ర అవగాహనతో ఉండాలి
- న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు ఇదే ఛాన్స్
- నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్

హైదరాబాద్,జూలై12 (వార్త వేదిక సూర్య): న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. వృత్తిని, చేసే పనిని ప్రేమించాలి. అప్పుడే సరైన ఫలితాలు పొందగలుగుతాం. ప్రస్తుతం న్యాయవ్యవస్థలో ఎన్నో సవాళ్లు ఉన్నాయి. కొన్ని కేసుల విచారణ దశాబ్దాల పాటు సాగటం ఆందోళనకరం అని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని నల్సార్ లా యూనివర్సిటీలో 22వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది.

మిగతా 2లో..

## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

- కేంద్ర ఎన్నికల కమిషన్ పరిశీలన

న్యూఢిల్లీ,జూలై12 (వార్త వేదిక సూర్య): ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ చేపట్టనున్నట్లు కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు తెలిపారు. ఆగస్టులో ఓటర్ల జాబితా సవరణని ప్రారంభించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తోంది. బీహార్ ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై ఇప్పటికే పెద్ద ఎత్తున విమర్శలు, ఆరోపణలు వస్తున్నాయి. ప్రత్యేక సవరణకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తూనే ఈసీకి సుప్రీంకోర్టు కొన్ని సూచనలు చేసింది. బీహార్ తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరిగే పశ్చిమబెంగాల్, తమిళనాడు తదితర రాష్ట్రాల్లోనూ ఇదే ప్రక్రియను చేపట్టనుందని ప్రచారం జరుగుతోంది. ఎన్నికలు జరిగే రాష్ట్రాల్రే కాకుండా దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సిద్ధమవుతున్నట్లు కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఆయా రాష్ట్రాల ఎన్నికల సంఘం అధికారులకు ఇప్పటికే సమాచారం ఇచ్చినట్లు ఈసీ అధికారులు తెలిపారు. పూర్తిస్థాయి షెడ్యూల్‌ని త్వరలోనే కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించే అవకాశాలు ఉన్నాయి.



## ఆగిపోయిన ఇంధన స్విచ్‌లు

- ప్రమాదం వెనక ఎలాంటి కుట్రకోణం లేదు
- పక్షి ఢీకొన్న ఆనవాళ్లు అసలే లేవు
- ఎయిరిండియా ప్రమాదంపై 15పేజీల ప్రామిక నివేదిక

న్యూఢిల్లీ,జూలై12 (వార్త వేదిక సూర్య): అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం పై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదిక విడుదల చేసింది. మొత్తం 15 పేజీలతో ప్రాథమిక నివేదికలో కీలక

మిగతా 2లో..

## ప్రాజెక్టుల సత్వర పూర్తికి చర్యలు

- భూసేకరణ సమస్యలు పరిష్కరించాలి
- అధికారులకు మంత్రి ఉత్తమ్ ఆదేశం



హైదరాబాద్,జులై 12(వార్త వేదిక సూర్య): నీటిపారుదల ప్రాజెక్టులకు భూసేకరణ, సహాయ పునరావాస పనులను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా సరైన సమయంలో తగిన నిర్ణయాలు తీసుకొని ముందుకు సాగాలన్నారు. ప్రాజెక్టులకు సంబంధించిన వివిధ అంశాలపై సచివాలయంలో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. చాలా కాలంగా భూసేకరణలో జాప్యం కారణంగా గడువులోగా పనులు పూర్తికావడం లేదన్నారు. అంచనా వ్యయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాటిని పరిష్కరించేందుకు భూయజమానులు తదితరులతో

మిగతా 2లో..

## టిటిడిలో అన్యమతస్థులు నిజమే..

- వీరిపై విచారణ కొనసాగుతోందన్న ఆనం
- నిరుద్యోగ అర్చకస్వాములకు 3వేల నిరుద్యోగ భృతి
- టిటిడి ఇవోతో సమావేశమైన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

తిరుమల,జులై 12 (వార్త వేదిక సూర్య): టీటీడీలో అన్యమతస్థులు ఉండేది వాస్తవమని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. టీటీడీలో వెయ్యి మంది అన్యమతస్థులు ఉన్నారన్న కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై విచారణ కొనసాగుతోందన్నారు. అయితే ఎవరున్నా వారిని తొలగిస్తామని అన్నారు. రాష్ట్రంలో అర్చక నిరుద్యోగులుగా ఉన్న అర్చక స్వాములకు భృతి ఇవ్వాలని మేనిఫెస్టోలో ఉందని దేవాదాయశాఖ మంత్రి అన్నారు. ఆ మేరకు రాష్ట్రంలో 590 మంది వేద పండితులు నిరుద్యోగులుగా ఉన్నారని.. వారికి 3 వేల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా రాష్ట్రంలోని పునర్నిర్మాణంలో ఉన్న ఆలయాలకు రూ.147 కోట్లు విడుదల కాకుండా నిలిచిపోయాయన్నారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా మరో రూ.11 కోట్ల నిధులు మిగతా ఆలయాలకు రావాల్సి ఉందని తెలిపారు. వీటన్నింటిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని బోర్డు, అధికారులు చెప్పారని మంత్రి వెల్లడించారు. తిరుమలలో టీటీడీ, దేవాదాయశాఖ



సంయుక్త సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. టీటీడీ చైర్మన్, ఈవో, అదనపు ఈవో, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి సమీక్ష చేశామన్నారు. గతంలో సీఎం చంద్రబాబు దగ్గర జరిగిన సమావేశంలో ఆలయాలకు సంబంధించిన కొన్ని సమస్యలు ముందుకు వచ్చాయని.. వాటిని చర్చించుకొని రండి అని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. దేవాదాయ చట్టం ప్రకారం 9

మిగతా 2లో..




## కాంగ్రెస్ ప్రభుత్వానిది
# ప్రచారార్భాటం

- స్కూటీలు, పెళ్లికి లక్ష నగదు, తులం బంగారం ఏవీ
- ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శలు

రంగారెడ్డి,జూలై12 (వార్త వేదిక సూర్య): ఈ ప్రభుత్వం ప్రజలకు సేవ చేయడం కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఎన్నికల ముందు అమ్మాయిలకు స్కూటీలు, పెళ్లికి లక్ష రూపాయల నగదు, తులం బంగారం ఇస్తామని చేసిన హామీల్లో ఏ ఒక్కదాన్ని కూడా ఈ ప్రభుత్వం

మిగతా 2లో..

## విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

యాదాద్రి భువనగిరి: యాదగిరిగుట్ట, యాదగిరిగుట్ట టౌన్, యాదగిరిగుట్ట రూరల్, బొమ్మలరామారం, గుండాల, అడ్డగూడూరు, ఆలేరు, భువనగిరి, భువనగిరి రూరల్, బీబీనగర్, తిరుమలగిరి, స్వర్ణగిరి దేవాలయం, రాజాపేట మండలాల విలేకర్లు కావలెను.

నల్లగొండ : చిట్యాల, నార్కట్‌పల్లి, కనగల్, తిప్పర్తి, మిర్యాలగూడ, మిర్యాలగూడ రూరల్, మాల్, మర్రిగూడెం, చింతపల్లి, గుర్రంపోడు, కోదాడ, సూర్యాపేట, నకిరేకల్, కట్టంగూర్, హుజూర్‌నగర్, మఠంపల్లి, త్రిపురారం, చందంపేట, దిండి మండలాలలో రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## ఆగిపోయిన ఇంధన స్విచ్‌లు

(మొదటి పేజీ తరువాయి)

విషయాలు వెల్లడించింది. విమానం టేకాఫ్ అయ్యాక ఇంధన కంట్రోలర్ స్విచ్‌లు సెకన్ పాటు ఆగిపోయినట్లు వెల్లడించింది. ఈ ప్రమాదం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని తెలిపింది. పక్షి ఢీకొన్న ఆనవాళ్లు కూడా కన్పించలేదని నివేదికలో తెలిపింది. 'విమానం ప్రయాణించిన మార్గానికి సమీపంలో పక్షులు ఎగరలేదు. పక్షి ఢీ కొన్న ఆనవాళ్లు కూడా గుర్తించలేదు. వాతావరణ సంబంధిత సమస్యలు కూడా లేవు. ఆకాశం కూడా క్లియర్‌గా ఉంది. విజిబిలిటీ బాగుంది. గాలి స్వల్పంగా వీస్తోందని తెలిపింది. అంతేకాదు, ప్రమాదం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని తెలిపింది. విమానంపై దాడి జరిగినట్లు చెప్పేందుకు ఎలాంటి ఆధారాలూ కనిపించలేదని వివరించింది. జూన్ 12న మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ డ్రీమ్‌లైనర్ 7878 విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో 270 మంది మరణించారు. దుర్ఘటన జరిగి శనివారానికి సరిగ్గా నెల రోజులైంది. దీంతో ఇవాళ తెల్లవారుజామున ఈ ప్రమాద ఘటనపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదిక విడుదల చేసింది. మొత్తం 15 పేజీలతో ప్రాథమిక నివేదికలో కీలక విషయాలు వెల్లడించింది. పైలట్ ఎందుకు స్విచ్ ఆఫ్ చేసినట్లు మరో పైలట్‌ను ప్రశ్నించాడని, తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చాడని నివేదికలో పేర్కొంది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని తెలిపింది. తర్వాత పైలట్లు మేడేకాల్ ఇచ్చారని, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ స్పందించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదని వెల్లడించింది. ఈలోపే విమానం కూలిపోయిం దని పేర్కొంది. విమానం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆగిపోయినట్లు వెల్లడించింది. ఆ స్విచ్ ఎందుకు ఆఫ్



చేశావని ఒక పైలట్.. మరో పైలట్‌ను ప్రశ్నించాడని రిపోర్ట్‌లో పేర్కొంది. తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు తెలిపింది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ తెలిపింది.ఈ రెండు స్విచ్‌లు ఒక సెకను తేడాతో ఒకదాని తర్వాత మరొకటి ఆగినట్లు నివేదికలో తెలిపింది. ప్రమాదానికి ముందు విమానం కేవలం 32 సెకన్ల పాటు గాల్లో ఉన్నట్లు వెల్లడించింది. రన్‌వేకు కేవలం 0.9 నాటికల్ మైళ్ల దూరంలోని ఓ హాస్టల్ భవంతిపై విమానం కూలిపోయిందని నివేదిక వివరించింది. ఇంజిన్లు శక్తిని కోల్పోయిన తర్వాత ర్యామ్ ఎయిర్ టర్బైన్‌ను యాక్టివేట్ చేసినట్లు గుర్తించారు. ఇది యాక్టివేట్ అయినట్లు సీసీటీవీ దృశ్యాల్లో కన్పించిందని ఏఏఐబీ తమ నివేదికలో వెల్లడించింది. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ స్పందించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదన్న ఏఏఐబీ, ఈలోపే విమానం కూలిపోయిందని వివరణ ఇచ్చింది. ప్రమాదానికి సంబంధించిన ఫొటోలు, వీడియోల పరిశీలన పూర్తి చేసినట్లు చెప్పింది. విమానానికి సంబంధించి రెండు ఇంజిన్లను వెలికితీసినట్లు, తదుపరి పరీక్షలకు కాంపోనెంట్స్‌ను గుర్తించామని పేర్కొంది. ఇంజిన్లను భద్రపరిచినట్లు తెలిపింది. ప్రమాదానికి ముందు ఇంధనం, బరువు సైతం పరిమితుల్లోనే ఉన్నాయని, విమానంలో ప్రమాదకరమైన వస్తువులు ఏమీ లేవని తన నివేదికలో స్పష్టం చేసింది. విమానంలో ఇంధనం కూడా స్వచ్ఛంగానే ఉందని, కలుషితమైన ఆనవాళ్లు లేవని తెలిపింది.

## న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నది

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమానికి జస్టిస్ బీఆర్ గవాయ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పీఎస్ నరసింహ, హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్‌పాల్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ..న్యాయవాదులు నిరంతరం తమను తాము నిరూపించుకోవాల్సి ఉందన్నారు. కోర్టు తీర్పులకు సంబంధించి సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రస్తుతం న్యాయవాద విద్యలో ప్రవేశించే వారి సంఖ్య పెరుగుతోంది. ఏఐ, డేటా ప్రైవసీ విషయంలో అనుకూల, ప్రతికూల ప్రయోజనాలు ఉన్నాయి. సరైన మార్గదర్శకత్వం ఉంటేనే.. నైపుణ్యం సాధించగలమన్నారు .మెంటార్‌షిప్‌ను ఒక బాధ్యతగా భావించాలన్నారు. జస్టిస్ గవాయ్ తన ప్రసంగంలో యువ న్యాయవాదులకు, న్యాయ రంగ ప్రవేశిస్తున్న విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు. నేటి ప్రపంచంలో న్యాయవ్యవస్థ ముందున్న సవాళ్లను గుర్తు చేసిన ఆయన, మన దేశం వివిధ లీగల్ ఛాలెంజెస్‌ను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో, న్యాయవాదులు, న్యాయ సేవలో ఉన్న



వారు 'ఎవరేం చెబుతున్నారు' అనే విషయాన్ని క్షుణ్ణంగా వినడం చాలా ముఖ్యం అన్నారు. న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించే సమయం ఆసన్నమైంది. సరైన పద్ధతిలో దాన్ని వినియోగించుకుంటే, ఇది తీర్పులను వేగంగా ఇవ్వడంలో దోహదపడుతుందని సీజేఐ పేర్కొన్నారు. విద్యార్థులు, వారి కుటుంబాలు విదేశీ డిగ్రీల కోసం ఆర్థికంగా భారమవ్వకూడదని హెచ్చరించిన ఆయన, మన దేశంలోనే నాణ్యమైన న్యాయ విద్య ఉంది. విదేశీ డిగ్రీల వల్ల మన టాలెంట్ పెరుగుతుందనుకోవడం తప్పు. మన టాలెంట్ మన పనితనంతో నిరూపించుకోవాలి. ఫారిన్ డిగ్రీల కోసమే కుటుంబాలను అప్పుల పాలుచేయడం అవసరం లేదని చెప్పారు. మనం ఏ పని చేస్తున్నా, అది ఎంత మనసు పెట్టి చేస్తున్నాం అనేది ముఖ్యం. న్యాయ రంగంలో విశ్వాసం, నిబద్ధత, , ప్రజల సేవకే ముఖ్య ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన యువ న్యాయవాదులకు సందేశమిచ్చారు. ఈ స్నాతకోత్సవం సందర్భంగా డిగ్రీలు అందుకున్న విద్యార్థులు, వారి కుటుంబాల్లో ఉత్సాహం కనిపించింది. ముఖ్య అతిథుల ప్రసంగాలు యువతలో ఆశాభావాన్ని పెంపొందించాయి. నల్సార్ యూనివర్సిటీ తన స్థాయిని నిరూపించుకుంటూ న్యాయవిద్యా రంగంలో దేశానికి ప్రతిభావంతులైన న్యాయవాదులను అందించడంలో ముందుండుతుందని చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ పేర్కొన్నారు.

## ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్ర అదనపు హాలును ప్రారంభించిన మంత్రులు

నల్లగొండ , జూలై 12 (వార్తా వేదిక సూర్య): నల్గొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్ర అదనపు హాలును రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లు ప్రారంభించారు. అనంతరం వనమహోత్సవం





కింద ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఆవరణలో మంత్రులు మొక్కలు నాటారు. అనంతరం నల్గొండ జిల్లా, మాడుగుల పల్లి మండల కేంద్రంలో 14.70 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సమీకృత మండల కార్యాలయ భవన సముదాయానికి రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ లు శంకుస్థాపన చేసారు. అనంతరం 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని మాత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..పేద ప్రజల సంక్షేమం కోసమే రాష్ట్రప్రభుత్వం పనిచేస్తున్నది,నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం ఇస్తున్నాము, బీసీ రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత తమదే,స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఉండాలి అన్నారు.రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాడుగుల పల్లి మండల కేంద్రంలో 14.70 కోట్ల వ్యయంతో సమీకృత మండల కార్యాలయ భవన సముదాయ పనులకు శంకుస్థాపన చేయడం, 40 లక్షల రూపాయలతో గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మిర్యాలగూడ శాసనసభ్యులు భత్తులలక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీ మాట మాకు శిలాశాసనం

(మొదటి పేజీ తరువాయి)

బీసీ రిజర్వేషన్లను 9 వ షెడ్యూల్ లో చేర్చాలని జంతర్ మంతర్ లో నిర్వహించిన ధర్నాకు 16 పార్టీలు మద్దతు ఇచ్చాయి. మనం తీసుకువచ్చిన ఒత్తిడికి లొంగే కేంద్రం 2026 లో జరిగే జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించింది. తెలంగాణ నిర్ణయం దేశాన్ని ప్రభావితం చేసింది. బీసీ రిజర్వేషన్లపై మాకు చిత్తశుద్ధి లేదని కొందరు విమర్శిస్తున్నారు. చిత్తశుద్ధి లేనిది బీజేపీకి. బీసీ రిజర్వేషన్లను 9 వ షెడ్యూల్ చేరి చట్టబద్ధత కల్పించాల్సింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీ లు లక్ష్మణ్, ఆర్ క్రిష్ణయ్య సాధించాలి. మోదీ స్థానంలో రాహుల్ గాంధీ ఉంటే 48 గంటల్లో నేను రిజర్వేషన్లను సాధించుకు వచ్చేవాడిని. ప్రధాని మోదీని తెలంగాణకు చెందిన బీజేపీ మంత్రులు ప్రశ్నించాలి. బీజేపీ నాయకులు వాళ్ల నిబద్ధతను చూపించాలి.

రిజర్వేషన్ల కోసం ఇంకా ఏం చేయాలన్నా నేను సిద్ధం. ఏం చేయాలో చెప్పండి. అర్ధరాత్రి కూడా నా మంత్రి వర్గం సమావేశం ఏర్పాటు చేస్తా. రిజర్వేషన్ల విషయంలో నన్ను ప్రశ్నించే నైతిక హక్కు ప్రతిపక్షాలకు లేదు.నా నిబద్ధతను ప్రశ్నించలేరు. నెల రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు చేయాలని



హైకోర్టు ప్రభుత్వానికి డెడ్ లైన్ విధించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసమే ఇంత కాలం స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేశాం. యాభై శాతానికి మించి రిజర్వేషన్లు పెంచొద్దని గత కేసీఆర్ ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టం చేసింది. ఈ చట్టం చేసినప్పుడు మంత్రులు గా గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్ ఉన్నారు. కేసీఆర్ ఇప్పుడు వాళ్లను మా పైకి ఉసిగొల్పుతున్నాడు. ఆ చట్టంలో పేర్కొన్న యాభై శాతం నిబంధనను సవరిస్తూ మేం ఇప్పుడు ఆర్డినెన్స్ తీసుకువచ్చాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తాపత్రయం పడుతున్నది నేను. నాకు తోడుగా ఉండండి.. రక్షణ కవచంలా ఉండి రిజర్వేషన్లను కాపాడుకోవాలి.

రిజర్వేషన్లపై ఎవరైనా కోర్టుకు వెళ్తే వాదించడానికి ఢిల్లీ నుంచి ఉద్దండులైన న్యాయవాదులను వాదనల కోసం నియమిస్తా. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కాగితం పెట్టిన వాళ్ళని, కాగితం పెట్టించిన వాళ్లను సామాజిక బహిష్కరణ చేస్తామని ప్రకటించండి. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ఎంపీలతో పాటు ఇండియా కూటమి ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాం. అన్ని రాష్ట్రాల్లో రిజర్వేషన్లు అమలు అయితేనే నిజమైన విజయం. 2029 ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లే ప్రధాన జెండా కావాలి.

## కాళేశ్వరంపై కావాలనే దుష్ప్రచారం

### మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు

సిద్దిపేట,జులై 12(వార్త వేదిక సూర్య): కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే కాళేశ్వరం నుంచి నీళ్లు ఆపుతున్నారని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. కావాలనే పదేపదే కాళేశ్వరం కూలిపోయిందని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం నీటిని ఉపయోగించకుండా పక్కన పెట్టారని అన్నారు. సిద్దిపేటలో 167 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. వర్షాలకు గోదావరిలో 8 లక్షల క్యూసెక్కులు వృథాగా పోతున్నాయి. మోటార్లు ఆన్ చేయకుండా రాజకీయాలు చేస్తున్నారు. మోటార్లు ఆన్ చేస్తే వారం రోజుల్లో రంగనాయకసాగర్ నిండిపోతుంది. మేడిగడ్డ కూలితే మోటార్లు, లారీలు ఎలా నడుస్తున్నాయని అన్నారు. రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లు కాళేశ్వరంలో భాగం కావా? ఇవేమీ చూడకుండా కాళేశ్వరం కూలిపోయిందని అసత్య ప్రచారం చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చపెడితే.. మీరేం చేశారో.. మేమేం చేశామో మాట్లాడుకుందాం అన్నారు. కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే కాళేశ్వరం నుంచి నీళ్లు ఆపుతున్నారు. రెండు పిల్లర్లకు మరమ్మతులు చేస్తే ఆరు నెలల్లో నీళ్లు ఇవ్వొచ్చు. మేం ప్రశ్నించడంతోనే కల్వకుర్తి మోటార్లు ఆన్ చేశారు. నాట్లకు నాట్లకు మధ్య కేసీఆర్ రైతుబంధు ఇచ్చారు. ఓట్లకు ఓట్లకు మధ్య మీరు రైతుభరోసా ఇస్తున్నారు. రైతుభరోసాను ఎలా కోత పెడదామనే చూస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు.



## తెలంగాణ నడ్డి విరుస్తున్న 'అధిక వడ్డీలు'!

(మొదటి పేజీ తరువాయి)

విధానంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించు కోవాలని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన పై దృష్టి సారించామని సీఎం తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం.. రాష్ట్రంలో పారిశ్రామిక రంగంతో పాటు సేవల రంగం అభివృద్ధి కోసం ప్రణాళిక లు రూపొందిస్తున్నాం.. ఉద్యోగులకు సముచితమైన అవకాశాలు కల్పిస్తేనే రాష్టానికి కంపెనీ లు వస్తాయన్నారు.

హైదరాబాద్ చుట్టూ రీజినల్ రింగ్ రోడ్ నిర్మిస్తాం. రీజినల్ రింగ్ రోడ్‌కు అనుసంధానంగా రేడియల్ రోడ్లు నిర్మిస్తున్నాం.. అధిక వడ్డీ లకు తీసుకున్న రుణాలపైన సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. అధికశాతం వడ్డీల కారణంగా రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతోంది..తిరిగి చెల్లింపులు కష్టం అవుతోందన్నారు. వడ్డీలు చెల్లించడం కోసమే రాష్ట్ర ఆదాయం ఖర్చు చేయాల్సి వస్తోంది.. అధిక వడ్డీ రేట్లకు తీసుకున్న రుణాలపైన వడ్డీ తగ్గించుకోవటానికి ప్రయత్నం చేస్తున్నాం.. సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా కూడా ఉన్నారు.

## ప్రాజెక్టుల సత్వర పూర్తికి చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

సంప్రదింపులు జరపాలి. పరిహారం, పునరావాస పక్రియను పారదర్శకంగా, సున్నితంగా నిర్వహించాల్సి ఉంటుంది. ఆలస్యం చేస్తే ప్రజల నుంచి వ్యతిరేకత పెరగడంతో పాటు చట్టపరమైన ఇబ్బందులు తలెత్తుతాయి. తద్వారా పనులకు ఆటంకం కలుగుతుంది.జిల్లా స్థాయిలో సమన్వయం ఎంతో ముఖ్యమని.. పనుల పురోగతికి ఆటంకంగా మారిన సమస్యలను పరిష్కరించేందుకు కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రతి స్థాయిలోనూ పనులు సాఫీగా జరగాలని స్పష్టం చేశారు. జిల్లాల వారీగా ప్రాజెక్టుల స్థితిగతులపై ఆరాతీసిన మంత్రి ఉత్తమ్.. ముఖ్యమైన సమస్యలను గుర్తించారు. వ్యవసాయం, ఆర్థిక వ్యవస్థ, దీర్ఘకాలిక ఆర్థిక భద్రతకు ప్రాజెక్టులు ఎంతో ముఖ్యమన్నారు. కరవు ప్రభావిత ప్రాంతాలకు సాగునీరు అందించే కీలకమైన పాలమూరురంగారెడ్డి, సీతారామ సాగర్ ప్రాజెక్టుల పనులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి. కాలువ లైనింగ్ మొదలు సొరంగాల వరకు ఎలాంటి జాప్యం లేకుండా పనులు పూర్తి చేసేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఉత్తమ్ ఆదేశించారు.

## టిటిడిలో అన్యమతస్థులు నిజమే..

(మొదటి పేజీ తరువాయి)

శాతం కామన్ గుడ్ ఫండ్ టీటీడీ నుంచి తీసుకోవాల్సిన నిబంధనలు ఉన్నాయని చెప్పారు. గతంలో 5 శాతం ఉన్న దానిని 9 శాతానికి పెంచామని తెలిపారు. విజయవాడ దుర్గ గుడికి వెళ్లేందుకు మరో రోడ్డు మార్గం వేసేందుకు టీటీడీ సహకారం కావాలని కోరారు. టీటీడీ కాలేజీ, పాఠశాలల్లో ఉన్న 192 పోస్టులను ఒప్పంద లెక్చరర్‌లతో భర్తీ చేసేందుకు చర్చించినట్లు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. కాగా.. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన తొలి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీటీడీ ఈవో, అదనపు ఈవో, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) నిధుల విడుదల, శ్రీవాణి ట్రస్ట్ నిధులతో నిర్మిస్తున్న ఆలయాల వివరాలు, ఆలయాల పునరుద్ధరణ మరియు పరిరక్షణ, వాటి పురోగతి తదితర ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా చర్చించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రచారార్భాటం

(మొదటి పేజీ తరువాయి)

నెరవేర్చలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పర్యటనలో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, తెలంగాణ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను టార్గెట్ చేసిన ఆమె, ఈ ప్రభుత్వం ప్రజలకు సేవ చేయడం కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని ఆరోపించారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి తరచూ వెళ్లే వ్యక్తిగా, రాష్ట్రానికి తక్కువ సమయాన్ని కేటాయిస్తున్నారని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీలు మొత్తం కాంగ్రెస్ కార్యకర్తలతోనే నిండి ఉన్నాయని ఆరోపించిన కవిత, సీఎం సొంత జిల్లా అయిన మహబూబ్ నగర్‌లో అంబులెన్సులకు డీజిల్ లేక అస్తవ్యస్త పరిస్థితులు నెలకొన్నాయని మండిపడ్డారు.

రేషన్ షాపుల్లో పంపిణీ చేస్తున్న సన్న బియ్యంలో 50 శాతం వరకు నాణ్యతలేని దొడ్డుబియ్యమే ఉండటం దారుణమని వ్యాఖ్యానించిన ఆమె, దీనిని ఆధారాలతో నిరూపిస్తామని చెప్పారు. మరోవైపు ఉచిత బస్సు ప్రయాణాల పేరుతో గ్రామాలకు వెళ్లే బస్సులను తక్కువ చేశారని, ఫ్రీ పథకాలు అందిస్తామనే చెప్పి సేవలు కట్ చేసిన దారుణ పాలన ఇది అని విమర్శించారు. ఇప్పటికే ఈ ప్రభుత్వం రెండు లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందని కూడా ఆమె ఆరోపించారు. ఇది పనిచేసే ప్రభుత్వం కాదు... ప్రజలే వెంటే ఉండి పని చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని హేళన చేసిన కవిత, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓటేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## దేశంలో తెలంగాణ కులగణన బెస్ట్ మోడల్

(మొదటి పేజీ తరువాయి)

కులగణన డేటా 100 శాతం డిజిటలైజేషన్ చేశాం. భవిష్యత్తు లో ఎవరూ ఛాలెంజ్ చేయడానికి వీలు లేకుండా డేటా భద్రపరిచాం. దేశం లో తెలంగాణ కులగణన బెస్ట్ మోడల్. దేశానికి తెలంగాణ కులగణన రోల్ మోడల్ అని రాహుల్ గాంధీ కొనియాడారు. బీసీ రిజర్వేషన్ ఫలాలను ఆయా వర్గాలు సద్వినియోగం చేసుకోవాలి. ఇది కాంగ్రెస్ పార్టీ విజయం. బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఎక్కడా బీసీ లకు రిజర్వేషన్లు కల్పించలేదు.

## నేడు ఉజ్జయిని మహంకాళి బోనాలు

(మొదటి పేజీ తరువాయి)

చేస్తోంది ప్రభుత్వం. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకుంటోంది. ఆదివారం మహంకాళి బోనాలకు ఉదయం 4.10 బ్రహ్మ ముహూర్తంలో అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరుగుతాయి. ఆలయ ధర్మకర్త కుటుంబం నుంచి అమ్మవారికి తొలి బోనం సమర్పించనున్నారు. సోమవారం రోజు రంగం భవిష్యవాణితో పాటు అమ్మవారి అంబారి ఊరేగింపు, ఆదివారంరాత్రి, సోమవారం రాత్రి అమ్మవారి ఫలహర బండ్ల ఊరేగింపు ఉంటుంది. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం 6 క్యూలైన్ లు ఏర్పాటు చేశారు భక్తులు. బాటా షోరూం నుంచి 2 , రాంగోపాల్ పేట్ పోలీస్ స్టేషన్ నుంచి 2, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి 2 క్యూలైన్లు ఉన్నాయి. క్యూ లైన్ లో 16 మీటర్లకు ఒక ఎమర్జెన్సీ గేట్ ఏర్పాటు చేశారు. భారీ పోలీస్ బందోబస్తుతో పాటు 70 సీసీటీవి కెమెరాల నడుమ బోనాల జాతర జరగనుంది. భక్తులకు ఇబ్బంది కలగకుండా, మొబైల్ వాష్ రూమ్స్ ఏర్పాటు చేశారు. ఉదయం వేళల్లో రద్దీ ఉంటుంది కాబట్టి జోగినిలు, శివశక్తులకు దర్శనం చేసుకునేందుకు స్పెషల్ టైం కేటాయించారు. శివ శక్తులు, జోగినిల కోసం మధ్యాహ్నం 2గంటల నుంచి 4 గంటల వరకు సమయం కేటాయించారు.

## కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. విపక్షాల తీరుపై విమర్శలు గుప్పించారు. గతంలో ఎన్నో బిల్లుల విషయంలో భారత రాష్ట్ర సమితి.. భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇచ్చింది. బీసీలకు మేలు జరిగే నిర్ణయంపై మాత్రం కేసీఆర్ నోరు విప్పడం లేదు. కడుపునిండా విషం పెట్టుకొని కౌగిలించుకొన్నట్లుగా విపక్షాల ధోరణి ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి బీసీలకు రిజర్వేషన్ల పెంపు అంశంపై ఏనాడూ దృష్టి పెట్టలేదు. మేం సాధించిన రిజర్వేషన్ల పెంపును.. కవిత తన విజయంగా చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. బీసీ రిజర్వేషన్ల పెంపు ప్రక్రియను మేము చేపట్టినప్పుడు కవిత జైలులో ఉన్నారు. తిహాడ్ జైలులో ఉన్న కవిత బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఎప్పుడు పోరాటం చేశారో చెప్పాలి. ఆమె మాటలు విని తెలంగాణ సమాజం నవ్వుకుంటోంది. కవిత ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో ఆమెకైనా స్పష్టత ఉందా? అని ఎద్దేవా చేశారు. ఇదిలావుంటే మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా ఎందుకు మార్చారో భారత రాష్ట్ర సమితి నేతలు చెప్పాలని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. చర్చకు రాకుండా సీఎం రేవంత్‌రెడ్డిని ఎందుకు దూషిస్తున్నారని ప్రశ్నించారు. అసెంబ్లీలో అర్థవంతమైన చర్చ జరగాలని ప్రజలు ఆశిస్తున్నారని తెలిపారు. నీటిపారుదల శాఖ గురించి తాము మాట్లాడుతుంటే అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.



శర వేగంగా శాస్త్రం, సాంకేతిక రంగాలు అభివృద్ధి చెందుతున్న తరుణంలో మానవ జీవనం, ఆరోగ్యంపై తిరోగమనంలో వెళుతున్నాయి. ఈ ప్రభావం మానసిక, నాడీ వ్యవస్థపై ఎక్కువగా కనబడుతుంది. అత్యధిక మంది ప్రజలు మానసిక ఒత్తిడికిలోనై పక్షవాతం, హార్ట్ స్ట్రోక్, అల్జీమర్స్, పార్కిన్సన్ వంటి వ్యాధులకు గురవుతున్నారు. ముందస్తుగా ఈ వ్యాధుల లక్షణాలను గుర్తించడం, జాగ్రత్తలు పడడం, వైద్య చికిత్సల వంటి అంశాలపై హైదరాబాద్ మలక్‌పేట యశోద ఆసుపత్రి ప్రముఖ న్యూరాలజిస్ట్..

**డా. సూరిశెట్టి భరత్ కుమార్‌తో**

**వార్త వేదిక సూర్య దినపత్రిక ప్రత్యేక ముఖాముఖి**




**నరాలకు సంబంధించిన వ్యాధుల్లో పక్షవాతం, హార్ట్ స్ట్రోక్‌లతోపాటు మెదడు, వెన్నపూస సమస్యలు, కండరాల సమస్యలు, కంటి, మెదడు సంబంధిత సమస్యలు, న్యూరోపతి రావడం వంటి సమస్యలను నరాలకు సంబంధించి వ్యాధులుగా గుర్తించాలని మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లకు చెందిన ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ సూరిశెట్టి భరత్ కుమార్ తెలిపారు. మద్యపానం, ధూమపానంకు దూరంగా ఉండడంతో పాటు ప్రతిరోజు వ్యాయామ చేయడం ద్వారా ఈ వ్యాధులు వచ్చే అవకాశాన్ని గణనీయంగా తగ్గించవచ్చు అంటున్నారు.**

# ప్రతిరోజు వ్యాయామం తప్పనిసరి!

### న్యూరాలజీ అంటే ఏమిటి..?

న్యూరాలజీ అనేది వైద్యశాస్త్రంలో ఒక శాఖ. నర్వస్ సిస్టం (నరాలకు సంబంధించిన) వ్యాధులను గుర్తించడం.. చికిత్స అందించడం.

### న్యూరాలజిస్ట్ అంటే ఎవరు?

న్యూరాలజిస్ట్ అంటే నాడి వ్యవస్థ (మెదడు వెన్నుపాము మరియు నరాలు) యొక్క రుగ్మతలను నిర్ధారించే, చికిత్స చేసే నిర్వహించే వైద్యుడు.

న్యూరాలజిస్టులు మెదడు వెన్నుపాము మరియు నరాలకు సంబంధించిన వ్యాధులను నిర్ధారించడంలో చికిత్స చేయడంలో ప్రత్యేకత కలిగి ఉంటారు. వీరిలో తలనొప్పి, మైగ్రేన్లు, మూర్ఛలు , స్ట్రోక్, పార్కినన్స్ వ్యాధి, మరియు మల్టిపుల్ స్క్లెరోసిస్ వంటి అనేక వ్యాధులకు చేస్తారు.

వీరు సూపర్ స్పెషాలిటీ వైద్యులు అయిన శస్త్ర చికిత్స (సర్జరీ) చేయరు. న్యూరో సర్జన్ల కంటే భిన్నంగా వ్యాధి లక్షణాలని కూలంకషంగా అధ్యయనం చేసి వ్యాధులను నిర్ధారించి చికిత్స చేస్తారు. వ్యాధినిర్ధారణ కోసం సిటీ స్కాన్, ఎమ్మారై, ఈఈజీ, ఎన్‌సీఎస్, లంబార్ పంక్చర్ వంటి పరీక్షలను ఉపయోగిస్తారు.

### నర్వస్ సిస్టం అంటే ఏమిటి?

కేంద్ర నరాలవ్యవస్థ (CNS)
మెదడు (Brain), వెన్నుపూస (spinal Cord)
పరిధి నరాల వ్యవస్థ (PNS)
శరీరంలో ఉన్న ఇతర నరాలు, కండరాలు.

### న్యూరాలజీలో ప్రధానంగా పరిశీలించే వ్యాధులు

**మెదడు సంబంధిత రుగ్మతలు:**

బ్రెయిన్ స్ట్రోక్ (పక్షవాతం), మైగ్రేన్, ఎపిలేప్సి అల్జీమర్స్, బ్రెయిన్ ట్యూమర్లు

**వెన్నుపూస సమస్యలు:**

వెన్నుపూస గాయాలు, డిస్క్ సమస్యలు, మల్టీపుల్ క్లీరోసిస్, న్యూరోపతి, మయస్థీనియా గ్రావిస్, మయోసైటిస్ చలన సంబంధిత సమస్యలు.

**(న్యూరో డెవలప్మెంట్) వ్యాధులు:**

ఆటిజం, ఏడిహెచ్‌డి వంటివి పిల్లలకు సంబంధించిన వ్యాధులు..

### మైగ్రేన్ అంటే ఏమిటి.. ఎందుకు వస్తుంది?

మైగ్రేన్ అనేది తీవ్రమైన తలనొప్పి. ఇది ఎక్కువగా స్త్రీలలో కనిపిస్తుంది. ఒత్తిడి, నిద్రలేమి, భోజనం ఆలస్యం చేయడం వల్ల తీవ్రత ఎక్కువవుతుంది. దీనిని పార్శ్వపు నొప్పి అంటారు.

### వెర్టిగో అంటే ఏమిటి?

వెర్టిగో అంటే తల తిరుగుతున్నట్టు అనిపించడం, అకస్మాత్తుగా తల, మెడ తిప్పడం వల్ల గిరగిరా తిరుగుతున్నట్టు అనిపించడం ఈ వ్యాధి లక్షణం. ఇది చెవి సంబంధిత సమస్య వల్ల కూడా రావచ్చు.

### పార్కిన్సన్స్ (కంపవాతం, వణుకుడు జబ్బు) అంటే ఏమిటి

ఇది మెదడుకు సంబంధించిన ఒక వ్యాధి. వయోవృద్ధులలో ఎక్కువగా కనిపిస్తుంది. చేతులు వణకడం, మాట తడబడటం, కండరాలు బిగుసుకు పోవడం, నిదానంగా నడవటం వంటివి లక్షణాలు ఈ వ్యాధిలో ఉంటాయి.

### అల్జీమర్స్ (మతిమరుపు) అంటే ఏమిటి?

వయసు పెరిగే కొద్దీ జ్ఞాపక శక్తి తగ్గడం సాధారణం. కానీ జ్ఞాపక శక్తితో పాటు వ్యక్తి పద్ధతి మారటం, చేసే పనులు మర్చిపోవడం, మనుషులను గుర్తు పట్టకపోవటం వంటివి ఈ వ్యాధి లక్షణాలు.

### పక్షవాతం (బ్రెయిన్ స్ట్రోక్):

రక్తనాళాలు గడ్డకట్టుకోవడం లేదా చిట్లిపోవడం.. వల్ల పక్షవాతం రావచ్చు. అకస్మాత్తుగా మూతి వంకర, చేతులు బలహీనపడటం, నడవలేక పోవటం, తూలిపోవటం వంటి లక్షణాలు ఉంటే పక్షవాతంగా పరిగణించి, మూడు గంటల లోపు (గోల్డెన్ పిరియడ్) న్యూరాలజిస్ట్‌ని సంప్రదించాలి.

పక్షవాతంకి ఇప్పుడు ప్రత్యేక వైద్యవిధానాలు (త్రాంబోలైసిస్, త్రాంబెక్టమీ) అందుబాటులో ఉన్నాయి.



### ఫిట్స్ (మూర్ఛ) జాగ్రత్తలు:

మూర్ఛ వచ్చినప్పుడు చేతిలో తాళం చేతులు, ఐరన్ వస్తువులు వ్యక్తి చేతిలో పెట్టకూడదు. అయితే ఆ వ్యక్తిని ఒకవైపుకు పడుకోబెట్టాలి.. నోటిలో వస్త్రం లాంటివి పెట్టకూడదు. అపస్మారక స్థితిలో ఉన్నప్పుడు నీళ్లు తాగించవద్దు. గాలి బాగా ఆడేటట్టు, వ్యక్తి దుస్తులను వదులుగా ఉంచాలి. వెంటనే ప్రాథమిక చికిత్స కొరకు డాక్టర్‌ని సంప్రదించాలి.

### నరాలపై ఒత్తిడి ఎలా ప్రభావం చూపుతుంది

ఒత్తిడితో తలనొప్పి, నిద్రలేమి, మతిమరుపు, వణుకు, మానసిక సమస్యలు వస్తాయి. దీన్ని తగ్గించేందుకు ధ్యానం, యోగ, విశ్రాంతి అవసరం.

## ముఖ్యమైన జాగ్రత్తలు

**ఆరోగ్యకరమైన ఆహారం**

ఒమేగా-3 ఫ్యాటి అసిడ్లు, ఆంటీ యాక్సిడెంట్లు, విటమిన్ బి12 వంటి పోషకాలు మెదడు ఆరోగ్యానికి అవసరం. తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ తాజా పండ్లు, కూరగాయలు తినడం మంచిది. అధిక చక్కర, ఫాస్ట్ ఫుడ్డు, తగ్గించాలి.

**వ్యాయామం**

రోజుకు ఒక గంటపాటు వ్యాయామం లేదా 30 నిమిషాల పాటు నడవాలి. వయసు పెరిగే కొద్దీ వ్యాయామానికి, యోగకు ప్రాధాన్యతనివ్వాలి.

**మానసిక ఒత్తిడిని తగ్గించుకోండి**

ధ్యానం, ప్రాణాయామం, కొత్త అలవాట్లు నేర్చుకోవడం వలన మెద డును ఉత్తేజంగా ఉంచవచ్చు.

**ఆరోగ్యకర నిద్ర**

రోజుకు 7-8 గంటలు ఆరోగ్యకరమైన నిద్ర అవసరం. పడుకునే గంట ముందు ఫోన్, టీవీ చూడకపోవడం మంచిది. నిద్ర లోపం మెదడు పనితీరుపై ప్రభావితం చేస్తుంది.

**మద్య, ధూమపానం నివారించాలి**

మద్యం,ధూమపానం, మత్తు పదార్థాలు నరాల వ్యవస్థపై తీవ్రమైన దుష్ప్రభావం చూపొతాయి. ఇవి స్ట్రోక్, న్యూరోపతి, అల్జీమర్స్ వంటి వ్యాధులకు దారి తీయవచ్చు.

**షుగర్, బిపి వ్యాధులను నివారించుకోవాలి**

హై బీపీ, షుగర్ వంటి వ్యాధులు నరాలు, మెద డును ప్రభావితం చేస్తాయి. రెగ్యులర్ చెకప్ చేయించుకుంటూ వీటిని అదుపులో ఉంచుకోవాలి.

**గాయాల నివారణ**

తలకు తగిలిన గాయాల వల్ల మతిపురుపు, ఫిట్స్, పక్షవాతానికి దారితీయవచ్చు. మితిమీరిన వేగంతో ప్రయాణించవద్దు. డ్రైవింగ్‌లో హెల్మెట్ ఉపయోగించాలి.

**టీకాలు**

కొన్ని న్యూరో సమస్యలు బ్యాక్టీరియా, వైరస్ వల్ల కలగవచ్చు. ముందు జాగ్రత్తగా వ్యాక్సిన్లు తీసుకోవాలి.

**అర్హత లేని వైద్యులను, నాటు వైద్యులను సంప్రదించి ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు...**

పైన కనిపించిన లక్షణాలు లేదా వ్యాధులు ఉన్నప్పుడు త్వరగా న్యూరాలజిస్ట్‌ని కలిసి చికిత్స పొందడం ఉత్తమం.. అన్ని వయసుల వారు ముఖ్యంగా బీపీ, షుగరు ఉన్నవారు ఆరోగ్య బీమా తీసుకోవడం ఉత్తమం.





ప్రఖ్యాత నిమ్‌హ్యాన్స్ సంస్థ నుండి ఫెలోషిప్ పొందుతున్న డాక్టర్ సూరిశెట్టి భరత్ కుమార్



కుటుంబ సభ్యులతో... డాక్టర్ సూరిశెట్టి భరత్ కుమార్

### కుటుంబ నేపథ్యం:

ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ సూరిశెట్టి భరత్ కుమార్ ఒకప్పటి కరువు పీడిత మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లకు చెందిన మధ్యతరగతి ప్రభుత్వ ఉద్యోగి అయిన సూరిశెట్టి రాజ్ కుమార్, అరుణ దంపతుల రెండవ కుమారుడు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో అచ్చంపేటలో 10వ తరగతి పూర్తి చేశారు. ఇంటర్మీడియట్ వికాస్ జూనియర్ కాలేజీలో, మహబూబ్ నగర్ ఎస్వీఎస్ కాలేజీలో ఎంబీబీఎస్ చేశారు. ఎండి, డీఎం మూడు సంవత్సరాలు గాంధీ మెడికల్ కాలేజీలో పూర్తి చేశారు. ఫెలోషిప్ ఇన్ మూవ్‌మెంట్ డిజార్డర్ ప్రఖ్యాత నిమ్‌హ్యాన్స్ (బెంగళూరు)లో అభ్యసించారు. ప్రఖ్యాత జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో పరిశోధనల పత్రాలను 20కి పైగా సమర్పించారు. గత ఐదు సంవత్సరాలుగా మలక్‌పేట్ యశోద ఆసుపత్రిలో న్యూరాలజిస్ట్‌గా సేవలందిస్తున్నారు. డిజిఓ, డిఎన్‌బి(ఓబీజీ) డాక్టర్ శ్రీలేఖను వివాహం చేసుకున్నారు. వీరికి కుమారులు రేహన్స్, సంవేద్.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# వసతిగృహంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**రామన్నపేట, జూలై 12(వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకి మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని వండిన భోజనాన్ని పరిశీలించారు.ప్రతి రోజు సాయంత్రం స్నాక్స్ పెట్టడం లేదని విద్యార్థులు చెప్పగా ప్రతిరోజు సాయంత్రం స్నాక్స్ విద్యార్థులకు పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులకి కొత్త స్కూల్ డ్రెస్‌లు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. వసతిగృహంలో ఉండే బాత్ రూమ్ డోర్స్ సరిగా లేవని , ఫాన్స్ తిరగటం లేదు అని విద్యార్థులు కలెక్టర్‌కి తెలిపారు.



కలెక్టర్ వెంటనే స్పందించి వాటిని రిపేర్ చేయిస్తా అని విద్యార్థులకు చెప్పారు.ఆడుకోవడానికి కూడా గేమ్స్ కిట్ కావాలి అని కోరడంతో క్యారంబోర్డు లు,చెస్ బోర్డ్స్,వాలీబాల్ పంపిస్తాను అని విద్యార్థులకు చెప్పడం జరిగింది.

హాస్టల్‌లో మంచి నీటి ఫిల్టర్ పనిచేయడం లేదని తెలుసుకొని వెంటనే మరమత్తులు చేయించాలని వార్డెన్ కి తెలిపారు.

హాస్టల్ ఉండే కోమల్ అనే విద్యార్థి పుట్టిన రోజు అని తెలుసు కొని చాక్లెట్లు ఇచ్చి విద్యార్థి చేత హాస్టల్ విద్యార్థులు అందరికీ చాక్లెట్స్ పంచి పెట్టడం జరిగింది.

మీ హాస్టల్లో కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పిస్తానని మీరు బాగా కష్టపడి చదువుకోని ఉన్నత స్థాయిలో ఉండాలని, ఉన్నత స్థాయిలో ఉంటే మీ తల్లిదండ్రులు సంతోషిస్తారని అన్నారు. ఈ సంవత్సరం 10 వ తరగతిలో మంచి మార్కులు సాధించిన వారికి సైకిల్స్ పంపిణీ చేయడం జరుగుతుందని, మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం చేయడం కూడా జరుగుతుందన్నారు.

అందుకే ఇప్పటినుండే మీరంతా మంచిగా చదువు కొని మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నోముల రామిరెడ్డి స్ఫూర్తితో పోరాటాలు నిర్మిద్దాం..

**వలిగొండ, జూలై 12(వార్త వేదిక సూర్య):**
అమరజీవి కామ్రేడ్ నోముల రాంరెడ్డి స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్మిద్దామని, ఆయన ఆశయాలని సాధించడమే ఆయనకిచ్చె ఘననివాళని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు అన్నారు. శనివారం మండల పరిధిలోని సంగెం గ్రామంలో నోముల రామి రెడ్డి 19 వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా నివాళులర్పించి అనంతరం వారు మాట్లాడుతూ నోముల రామిరెడ్డి ఉన్నత కుటుంబంలో పుట్టి పెరిగినప్పటికీ నాయకులు కందాల రంగారెడ్డి సారథ్యంలో సంగెం గ్రామంలో ప్రభుత్వ బంచరాయి, పోరంబోకు భూములను భూమిలేని పేదలకు పంచాలని, వివిధ కులాల వృత్తిదారులకు ఇవ్వాలని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించి, అప్పటి ప్రభుత్వాల మెడలు వంచి వారందరికీ ప్రభుత్వ భూములు ఇప్పించారన్నారు. పేదల సమస్యల పరిష్కారానికి ఎర్రజెండా నాయకత్వంలో సమస్యలు పరిష్కారం అవుతాయని



నమ్మకంతో ప్రజా పోరాటాలు నిర్వహించారని అన్నారు. పరిసర గ్రామాలుగా ఉన్న వర్కట్ పల్లి,గోకారం గ్రామాల్లో సిపిఎం ఉద్యమ విస్తరణ కోసం అనేకమంది కార్యకర్తలను తయారు చేశారని అన్నారు. వారి యొక్క స్ఫూర్తితో నేడు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఏనుగు సాయి రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ సురకంటి వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ కీసరి రాంరెడ్డి,కాంగ్రెస్ మండల నాయకులు బద్దం సంజీవరెడ్డి, ఉంద్రాటి సత్యనారాయణ, బీఆర్ఎస్ మండల నాయకులు వరికుప్పల మల్లేశం,సిపిఎం శాఖ కార్యదర్శి మండల కమిటీ సభ్యులు భీమనబోయిన జంగయ్య, మాజీ ఉపసర్పంచ్ ఎలకలపల్లి నరసింహ, నాయకులు నోముల జంగారెడ్డి,ఏనుగు ప్రభాకర్ రెడ్డి,బండిగారి రాములు, నోముల జంగారెడ్డి, మాధవరెడ్డి,కుంట్ల గంగిరెడ్డి,కొలను రామిరెడ్డి,జక్కుల వెంకటేశం, బొడ్డు కృష్ణ,రామిరెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య పండిత అవార్డును అందుకున్న డా.వాసుదేవ్‌కి శుభాకాంక్షలు తెల్పిన తౌర్ర విష్ణు

**ఆత్మకూరు (ఎం), జూలై 12 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన రచ్చ వాసుదేవ్ గత 60 సంవత్సరాలుగా ఆత్మకూరు , బోడుప్పల్ ప్రాంతంలో ఉన్న వారికి ఆయుర్వేద వైద్యం అందిస్తున్నారు. యాదగిరిగుట్టలో నిర్వహించిన పారంపర్య వైద్య మహా సంఘం ప్రథమ వార్షికోత్సవంలో పారంపర్య వైద్య మహా సంఘం ఆధ్వర్యంలో రచ్చ వాసుదేవ్ ని ఘనంగా సన్మానించి వైద్య పండిత అవార్డును ప్రధానం చేసిన సందర్భంగా ప్రముఖ పారిశ్రామిక వేత్త , పద్మశాలి సంఘం అధ్యక్షులు తౌర్ర విష్ణు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా తౌర్ర విష్ణు మాట్లాడుతూ..పారంపర్య వైద్య మహా సంఘం కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు . ఆత్మకూరు మండల కేంద్రంలో ఎందరికో వారి చేతుల మీదుగా ప్రాణం పోసి పునర్జన్మ ప్రసాదించిన అభినవ వైద్య నారాయణుడు రచ్చ వాసుదేవ్ అని మండల ప్రజలకు గతంలో సర్పంచ్ గా కూడా ప్రజా సేవా అందించిన కామ్రేడ్ అని వారిని పారంపర్య మహా వైద్య సంఘం వారు వైద్య పండిత అవార్డును ఇవ్వడం వలన వారి చేతిలో పెరిగిన మాకు చాలా గర్వంగా ఉందని అన్నారు . వైద్య పండిత అవార్డును ప్రధానం చేసిన పారంపర్య వైద్య మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దొంతి యాత్రి మహా ఋషి , ఉపాధ్యక్షులు భాను



ప్రసాద్ , ప్రధాన కార్యదర్శి రామంచి శ్రీనివాస్ , గౌరవ అధ్యక్షులు డాక్టర్ రఘుపతి పంతులు , డాక్టర్ రచ్చ లెనిన్ తదితరుల ఆధ్వర్యంలో అవార్డు అందుకున్న పెద్దలు డాక్టర్ రచ్చ వాసుదేవ్ కి పద్మశాలి సంఘం తరుపున శుభాకాంక్షలు తెలిపి వారు ఇంకా వైద్య సేవలో కొనసాగాలని మనసుపూర్తిగా భగవంతుని కోరుకుంటున్నానని అన్నారు.

# డ్రగ్స్, మద్యం, మాదక ద్రవ్యాలపై పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రజలకు అవగాహన

**మోత్కూరు, జూలై 12(వార్త వేదిక సూర్య):**
డ్రగ్స్, మద్యం, మదక ద్రవాలపై శనివారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు, రాచకొండ ప్రభాకర్, పోలీసులు ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న రాచకొండ ప్రభాకర్ డ్రగ్స్, మద్యం, మదకద్రవాలపై తన సొంత ఖర్చులతో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా గత ఏడాది ఫిబ్రవరి నెల నుంచి పోలీస్ స్టేషన్, ఆ"యా మండల కేంద్రంలో ప్రధాన సెంటర్లలో పోలీసులతో కలిసి యువతకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ క్రమంలోనే శనివారం నాడు మోత్కూరు పోలీస్ స్టేషన్ కు వివిధ సమస్యలపై వచ్చిన ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మదకద్రవ్యాలు, డ్రగ్, మద్యం వల్ల అనేకమంది మరణిస్తున్నారని, తద్వారా అనేక కుటుంబాలు చిన్న భిన్నంగా అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మద్యం అలవాట్లు ద్వారా తన తోటి స్నేహితులైన ఇద్దరు ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఆకాల మరణంతో తాను యువతకు, ప్రజలకు అవగాహన కల్పిస్తే కొంత మార్పు రావచ్చని తపనతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ప్రభాకర్ తెలిపారు. అనంతరం సి.ఐ. వెంకటేశ్వర్లు ఎస్.ఐ. కొంపల్లి సతీష్ లు




మాట్లాడుతూ డ్రగ్స్, మద్యం, మదక ద్రవాల వల్ల యువత నేరాల వైపు ప్రయాణిస్తుందని, డ్రగ్స్ ,మద్యం, మదకద్రవాలపై యువత, ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు. యువత చెడు మార్గాలకు వెళ్లకుండా, సన్మార్గంలో ప్రయాణించేలా ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని కోరారు డ్రగ్స్, పై యువత ,ప్రజలకు విచిత్ర వేషధారణతో "మద్యం వద్దు," ఆరోగ్యమే ముద్దు అంటూ ఓ ఫ్లెక్సీ ఏర్పాటు చేసుకొని అవగాహన కల్పిస్తున్న ప్రభాకర్‌ను సి.ఐ, వెంకటేశ్వర్లు,ఎస్.ఐ సతీష్ లు ప్రభాకర్ ను అభినందించారు.

ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నర్సింహ్మా, పోలీసుల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ మనం బుక్ ఆఫ్ రికార్డు అవార్డు, భారత్ యూత్ ఐకాన్ నేషనల్ అవార్డు అందుకున్న బండారి ప్రసాద్ ముదిరాజ్

**ఆలేరు, జూలై 12(వార్త వేదిక సూర్య):**
ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన బండారి ప్రసాద్ ముదిరాజ్ ఒకవైపు పోలీసు ఉద్యోగం చేస్తూనే తను ఉద్యోగం సాధించడానికి పడ్డ కష్టం ఇంకొక నిరుపేద విద్యార్థి పడవద్దు అనే ఉద్దేశంతో స్టేట్,సెంట్రల్ పోలీస్ జాబ్స్ కు చదివే వారికోసం 2023 లో సైనిక గ్రూప్ ను స్థాపించి రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న నిరుపేద విద్యార్థులను ఉత్తేజపరుస్తూ వాట్సాప్ మాధ్యమం ద్వారా 8000 మందికి పైగా ఉచిత ఆన్లైన్ క్లాసెస్,స్టడీ మెటీరియల్స్,ప్రాక్టీస్ పేపర్స్,అందుబాటులో ఉంచడం బుక్స్,షూస్ కొనుక్కోలేని వారికి దాతల సహకారంతో వాటిని సమకూరుస్తూ ఉండడం వల్ల ఇప్పటివరకు 175 మంది ఇండియన్ ఆర్మీ,స్టేట్ పోలీసులో ఉద్యోగాలను సంపాదించారు.ప్రతి 2 నెలలకు ఒకసారి 30 మందికి ఉచిత శిక్షణ,భోజన,వసతి సౌకర్యం కల్పిస్తూ దేశ సైనికులుగా తీర్చిదిద్దుతున్న వీరి సేవలను గుర్తించిన మనం ఫౌండేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ వారు సైనిక గ్రూప్ ఫౌండర్ ఐన బండారి ప్రసాద్ ముదిరాజ్‌కు ఇంటర్నేషనల్ మనం బుక్ ఆఫ్ రికార్డు,భారత్ యూత్ ఐకాన్ నేషనల్ అవార్డును శ్రీ త్యాగరాయ గానసభలో అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మనం ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ చక్రవర్తి ,హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నేరేళ్ల మాల్యాద్రి ,మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి, సి.ఐ పురుషోత్తం ,సైనిక గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.








# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కురుమ సంఘం నాయకులు

**గట్టుప్పల,జూలై 12(వార్త వేదిక సూర్య):** గట్టుప్పల మండల కేంద్రం లో కురుమ సంఘం భావన నిర్మాణ ఏర్పాటు పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఐదు లక్షలు మంజూరు చేసినట్లు కురుమ సంఘం అధ్యక్షుడు కుండే సతయ్య తెలిపారు. వారు మాట్లాడుతూ కురుమ సంఘం భావన నిర్మాణానికి డిసిసి ఉపాధ్యక్షుడు దండు యాదగిరి రెడ్డి సహకారంతో ఐదు లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి శనివారం కురుమ సంఘం నాయకులు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు కుండే సతయ్య,ప్రధాన కార్యదర్శి మందుల కుండే చంద్రయ్య, శంకర్ ,కుండే సతయ్య,కుండే రాజు మందుల నరేష్, కుండే రమేష్, మురళి,శ్రీషేలం, లింగస్వామి, బాలయ్య,నర్సింహా మందుల అశోక్ ,తదితరులు పాల్గొన్నారు.





## భూభారతి దారఖాస్తులు పెండింగ్ పెట్టొద్దు

**వలిగొండ, జూలై 12(వార్త వేదిక సూర్య):**
ఇటీవల నిర్వహించిన రెవిన్యూ సదస్సులో వచ్చిన భూభారతి దారఖాస్తులు పెండింగ్ పెట్టకుండా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో వచ్చిన దారఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. తహశీల్దార్ లాగిన్ లో ఉన్న దారఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దశరథ, డిప్యూటీ తహశీల్దార్ పల్లవి,సీనియర్ అసిస్టెంట్ మనోహర్, ఆర్ఐలు నాగేష్, కరుణాకర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిందు శ్రీకి ఎన్టీఆర్ అవార్డు ప్రధానం

**ఆత్మకూరు (ఎం), జూలై 12(వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామ వాసిని అయిన తండ పాండు గౌడ్ కల్యాణిల కూతురు కుమారి బిందు శ్రీ గౌడ్ త్యాగరాయ గానసభ చిక్కడపల్లి హైదరాబాదులోని తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ లో కూచిపూడి నాట్య కళా రంగంలో విశిష్టమైన కృషి చేసినందుకు



హృదయపూర్వకంగా అభినందిస్తూ విశ్వవిఖ్యాత నటరత్న పద్మశ్రీ డాక్టర్ శ్రీ నందమూరి తారక రామారావు జాతీయ గౌరవ పురస్కారంతో సత్కరించడమైనది మరియు ఎన్టీఆర్ మరియు పి వి జయంతి ఉత్సవాలు 2025 ప్రశంస పత్రము మరియు ఉత్తమ నాట్య కారిని అవార్డు ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బిందు శ్రీ నాట్య గురువు రమేష్ రాజు మాస్టర్ మరియు బిందు శ్రీ తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**వలిగొండ, జూలై 12(వార్త వేదిక సూర్య):**
మండలకేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో మంత్రి మండలి క్యాబినెట్ సమావేశంలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తున్న సందర్భంగా స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్



కుమార్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నూతి రమేష్, పాశం సత్తిరెడ్డి, కుంభం వెంకటపాపి రెడ్డి, పబ్బు ఉపేందర్ బోస్, ఉలిపే మల్లేశం, కంకల కిష్టయ్య, బత్తిని లింగయ్య, మైసోల్ల ప్రవీణ్, బుగ్గ ఉదయ్, కాసుల వెంకన్న, కొండూరు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

**తేదీ : 12/07/2025, శనివారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 13,24,771/-**

**శ్రీ స్వామి వారికి 1200 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 60,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 1,69,700/- |
| కైంకర్యములు | - | 5,601/- |
| సుప్రభాతం | - | 8,200/- |
| బ్రేక్ దర్శనం | - | 2,97,900/- |
| వ్రతాలు | - | 89,600/- |
| వాహన పూజలు | - | 9,800/- |
| VIP దర్శనం | - | 4,05,000/- |
| ప్రచారశాఖ | - | 19,100/- |
| పాతగుట్ట | - | 20,140/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 6,18,000/- |
| యాదఋషి నిలయం | - | 91,418/- |
| సువర్ణ పుష్పార్చన | - | 55,000/- |
| శివాలయం | - | 7,000/- |
| శాశ్వత పూజలు | - | 1,00,000/- |
| పుష్కరిణి | - | 1,050/- |
| ప్రసాదవిక్రయం | - | 10,76,560/- |
| లాకర్స్ | - | 200/- |
| అన్నదానం | - | 1,36,458/- |
| ప్రసాద వితరణ | - | ---- |
| గోశాల | - | ---- |
| ఇతరములు | - | 28,686 /- |









## ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఆర్డీవో

**మోత్కూరు, జూలై 12(వార్త వేదిక సూర్య):** ఇందిరమ్మ ఇళ్ళను నాణ్యతో కూడిన ఇళ్లలను నిర్మించి త్వర త్వరిగతిన పూర్తిచేయాలని ఆర్డీవో కృష్ణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం నాడు మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్న



లబ్ధిదారులు ఎర్రబెల్లి స్వప్న, పోలేపాక శంకరమ్మ, రేణుక ఇండ్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్, ఆర్.ఐ.సుమన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**వలిగొండ, జూలై 12(వార్త వేదిక సూర్య):** మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామానికి చెందిన గంగదారి ఉపేందర్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందడంతో శనివారం ఆ గ్రామంలోని మృతుని కులస్థులు కుటుంబానికి అండగా నిలబడి



మృతుని కూతుర్లకు 71 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని బ్యాంక్ డిపాజిట్ చేసి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొడ్డుపల్లి ఉమా కృష్ణ, కుమ్మరి సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి మహేష్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ .హెచ్.ఓ, ఎస్.ఐలను సన్మానించిన బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు

**మోత్కూరు, జూలై 12(వార్త వేదిక సూర్య):** ఇటీవల మోత్కూరు పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించిన ఎస్. హెచ్.ఓ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ. కొంపల్లి సతీష్‌లను శనివారం నాడు బీసీ రిజర్వేషన్ సాధన సమితి



ఆధ్వర్యంలో శాలువాలతో ఆత్మీయ సన్మానం చేశారు.

ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి తదితరులు పాల్గోన్నారు.

## ప్రజలకు, యువతకు అవగాహన కల్పిస్తున్న ప్రభాకర్ సన్మానిస్తున్న పోలీసులు

**మోత్కూరు, జూలై 12(వార్త వేదిక సూర్య):** డ్రగ్స్, మద్యం, మదకద్రవ్యాలపై ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉండి సెలవు దినాలలో స్వంత అవసరాల కోసం ఉపయోగించుకొనే నేటి



రోజుల్లో ప్రజలకు, యువతకు ఏదో సేవ చేయాలని తపనతో డ్రగ్స్, మద్యం, మదకద్రవాలపై "మద్యం వద్దు" ఆరోగ్యమే ముద్దు " ఓ ఫ్లెక్సీ ఏర్పాటు చేసుకొని పోలీస్ స్టేషన్, ప్రధాన సెంటర్లలో విస్తృతంగా చేసుకొని ప్రచారం నిర్వహిస్తున్న సూర్యాపేటజిల్లా మద్దిరాల మండలం గోరంట్ల గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల పనిచేస్తున్న ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ ను శనివారం నాడు మోత్కూరు పోలీస్ స్టేషన్‌కు వచ్చి అవగాహన కల్పించడం పట్ల సీఐ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ. సతీష్‌లు తన కార్యాలయంలో ప్రభాకర్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లు : సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**మోత్కూరు, జూలై 12(వార్త వేదిక సూర్య):** బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం పట్ల పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నాడు స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ , ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి ఫోటోలకు పాలాభిషేకం చేశారు అనంతరం బాణసంచా కాల్చి, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల, వెంకటేశ్వర్లు గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ లు మాట్లాడుతూ దశాబ్దాలుగా వెనుకబడిన బీసీ కులాలను గత ప్రభుత్వాలు పూర్తిగా నిర్వీర్యం చేశాయని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డి"లో బీసీలకు చట్టబద్ధత కల్పిస్తామని ఇచ్చిన హామీని ఏడాదిన్నర లోపే అమలుచేసి నిరూపించిందన్నారు. బహుజనులను గుర్తించే పార్టీ ఉందంటే అది కాంగ్రెస్ పార్టీనేనని చెప్పారు. రానున్న రోజుల్లో స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రభుత్వ శ్రీకారం చుట్టిందని, బీసీలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ నాయకులు పర్రె పాటి యుగంధర్, గుర్రం లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి, అవిశెట్టి ఆవిలిమల్లు, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, ఉపాధ్యక్షులు పురుగుల నర్సింహ్మ, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శులు మందుల సురేష్, , కారుపోతుల వెంకన్న గౌడ్



, మాజీ మండల అధ్యక్షులు మెంట నగేష్, మెంట సురేష్, బీసీ విద్యార్థి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు గడ్డం నర్సింహ్మ, మాజీ కౌన్సిలర్ కౌన్సిలర్లు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, కూరెళ్ల కుమార్ , మాజీ ఎంపిటిసిలు ముద్దం జయశ్రీ, కురిమిళ్ళ ప్రమీల మాజీ సర్పంచ్ చేతరాశి అంజయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎర సానపల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అన్నెపు పద్మ, మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు గుండు శ్రీను నేత, పల్లపు సమ్మయ్య, అన్నెపు నర్సింహ్మ, బందెల రవి, చింతల సోమ నర్సమ్మ, జంగ వెంకటనర్సు, పల్లపు సమ్మయ్య, పురుగులయాదగిరి , గొలుసుల కొండయ్య, పాలోజు శేఖరాచారి , పోలినేని స్వామి రాయుడు, నాగార్జున రెడ్డి, గొలుసుల దుర్గయ్య, సుంకిశాల అనిల్ ,ఆలకుంట్ల నర్సింహ్మ, వెంకట్ రెడ్డి కూరెళ్ళఉప్పలయ్య , మహేష్, కాశీం తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, ప్రజా ప్రతినిధులపై అనుచిత వాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ ఉపసంహరించుకోవాలి

### పీసీసీ రాష్ట్ర నాయకులు పర్రేపాటి యుగంధర్ డిమాండ్

**మోత్కూరు, జూలై 12(వార్త వేదిక సూర్య):** తుంగతుర్తి నియోజవర్గానికి అభివృద్ధి చేయడానికి వస్తున్న బహుజన కులాల మార్గదర్శి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు షాప్ చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదారి కిషోర్ కుమార్ వెంటనే తన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని పిసిసి రాష్ట్ర నాయకులు పర్రేపాటి యుగంధర్ డిమాండ్ చేశారు. శనివారం నాడు ఆయన మోత్కూరు లో విలేకరులతో మాట్లాడుతూ గత 10ఏళ్లుగా తుంగతుర్తి నియోజకవర్గం నీ హాయంలో ఇసుక దందా, భూ దందాలతో కోట్లాది రూపాయలు పుల్లగొట్టడంతో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు 51వేల ఓట్లతో కిషోర్ కుమార్ కు కర్రు కాల్చి వాత పెట్టిన బుద్ధి రాలేదని అన్నారు. కమీషన్‌లు అంటేనే బి.ఆర్.ఎస్. ప్రభుత్వంగా కొనసాగిందని.. పైగా తమ నాయకులపై మళ్ళీ అనుచిత వ్యాఖ్యలు చేస్తే నియోజవర్గంలో ఎక్కడ తిరగనీయ్యమని హెచ్చరించారు.



మీ హాయంలో నియోజవర్గంలో ఏ ఒక్కరికైనా ఇందిరమ్మ ఇల్లు, పేదలకు తెల్ల రేషన్ కార్డులు ఇచ్చారా అని ప్రశ్నించారు . బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హాయంలో వేల కోట్లు కొల్లగొట్టినప్పటికీ ...దేశంలో ఎక్కలేని విధంగా పేదలకు సన్న బియ్యం ఇస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. ఇప్పటికైనా కిషోర్ తమ నాయకులపై విమర్శలు మాని, నియోజవర్గ అభివృద్ధికై సలహా, సూచనలు ఇవ్వాలని కోరారు.

## మైనార్టీలకు స్థానిక ఎన్నికలలో అవకాశం కల్పించాలి

### మైనార్టీ నాయకుడు యండి రహీం షరీఫ్

**సంస్థాన్ నారాయణపురం, జూలై 12(వార్త వేదిక సూర్య):** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు యండి రహీం షరీఫ్ మాట్లాడుతూ గతకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి గారి పాలనలో మైనార్టీలకు అన్ని విధాలుగా రిజర్వేషన్ ప్రకారం న్యాయం జరిగింది అని అన్నారు. మళ్ళీ నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో మళ్ళీ మనకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే రిజర్వేషన్ ప్రకారం న్యాయం జరుగుతుంది అనిఆశా భావంతో అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం స్పందించి మైనార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీపైపెట్టుకున్న నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా ముస్లిం మైనార్టీలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ ఎంపిటిసి జెడ్పిటిసి లుగా ముస్లిం మైనార్టీల రిజర్వేషన్ ప్రకారం ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని



కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కోరారు.



## బండ్లగూడ జాగీర్‌లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు ఘన సన్మానం

**మైలర్‌దేవ్‌పల్లి, 12 జులై (వార్త వేదిక సూర్య):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తిరుమల హిల్స్ కాలనీవాసులు శనివారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను వారి నివాసం వద్ద కలిసి ఘనంగా సన్మానించారు. ఇటీవల బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో ఎమ్మెల్యే చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యంగా తిరుమల హిల్స్ కాలనీలో రూ.35 లక్షల వ్యయంతో రోడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేసినందుకు కాలనీవాసులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎమ్మెల్యే గౌడ్‌కు శాలువాతో సన్మానం చేశారు. అలాగే, బీసీలకు స్థానిక ఎన్నికలలో 42% రిజర్వేషన్ కల్పిస్తూ క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రస్తావిస్తూ, ఈ విషయంలో ఎమ్మెల్యే చేసిన కృషిని వారు కొనియాడారు.కాగా, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తీరుస్తున్న నాయకుడు హరీష్ గౌడ్‌ను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఈ సందర్భంగా అభినందించారు. కార్పొరేషన్‌లో ఇటీవలే కోట్లాది రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు జరిగాయని, చాలా పనులు కూడా ప్రారంభమయ్యాయని కాలనీవాసులు ఎమ్మెల్యేకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ వైస్ ప్రెసిడెంట్ సంజీవ్, జనరల్ సెక్రటరీ రత్నాకర్, కాలనీ పెద్దలు జ్ఞానేశ్వర్, ప్రతాప్ రెడ్డి, కాలనీ యువకులు పాల్గొన్నారు.

## బోనాల పండుగకు ఆలయాలకు రూ.27 లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**మైలర్‌దేవ్‌పల్లి, 12 జులై (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ శివరాంపల్లిలోని రాందేవ్ బాబా ఆలయం వద్ద తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ చైర్మన్ చిన్నరెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, బోనాల పండుగ సందర్భంగా ఆలయాల అభివృద్ధికి రూ. 27 లక్షల విలువైన 79 చెక్కులను పంపిణీ చేశారు. మైలార్‌దేవ్‌పల్లి, రాజేంద్రనగర్, అత్తాపూర్, మరియు శాస్త్రిపురం డివిజన్ల పరిధిలోని అమ్మవారి ఆలయాలను సుందరంగా తీర్చిదిద్దేందుకు, బోనాల సంబరాలను ఘనంగా నిర్వహించేందుకు ఈ నిధులను శనివారం కేటాయించారు. ఆలయాల అలంకరణ, విద్యుద్దీకరణ, భక్తుల సౌకర్యాలు, మరియు పండుగ నిర్వహణకు ఈ నిధులు ఉపయోగపడతాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, భక్తులు ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి నాయకత్వంలో అన్ని పండుగలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి, ఆలయ ఈఓ రమాదేవి, సిద్దులాగుట్ట ఈఓ రామ శర్మ, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## భూ భారతి, రేషన్ కార్డుల దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి : ఆర్డీవో

**మోత్కూరు, జూలై 12 (వార్త వేదిక సూర్య):** భూభారతిలో రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులతో పాటు, రేషన్ కార్డుల దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి అధికారులకు ఆదేశించారు. శనివారం నాడు మోత్కూరు తహశీల్దార్ కార్యాలయంను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో పరిష్కారానికి నోచుకోని భూ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం భూభారతి ద్వారా అవకాశం కల్పించిందన్నారు. గతంలో రేషన్ కార్డులకు నోచుకునే పేదలందరికీ ఈ ప్రభుత్వం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అవకాశం ఇచ్చిందని, ఈ ప్రక్రియను త్వరి త్వరిగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఎం.ఉపేందర్, ఆర్.ఐ. డి .శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ ఇంద్ర కుమార్ రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ ఆఫీసులో రికార్డులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**రామన్నపేట, జూలై 12(వార్త వేదిక సూర్య):** రామన్నపేట ఎమ్మార్వో ఆఫీస్ శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సందర్శించి



రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పకడ్బందీగా భూభారతి చట్టాన్ని అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట ఎమ్మార్వో లాల్ బహుదూర్, డిప్యూటీ తహసిల్దార్ శైలజ, సీనియర్ అసిస్టెంట్ గాలయ్య, ఆర్ఐ రాజేశ్వర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన సి.ఐ, ఎస్.ఐ.లను మర్యాదపూర్వకంగా కలిసిన బి.ఆర్.ఎస్ నాయకులు

**మోత్కూరు, జూలై 12(వార్త వేదిక సూర్య):** మోత్కూరు పోలీస్ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన సీ.ఐ. వెంకటేశ్వర్లు, ఎస్. ఐ. కొంపెల్లి సతీష్‌లను మండలంలోని పాటిమాట్ల గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్. నాయకులు శనివారం నాడు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల నాయకులు, మాజీ సర్పంచ్ దండే బోయిన మల్లేష్ గ్రామ శాఖ అధ్యక్షులు బండి రాజు, మండల ప్రధాన కార్యదర్శి గిరగాని శ్రీనివాస్, బి.ఆర్. ఎస్ మండల యూత్ అధ్యక్షులు



గనగాని రాజేష్ , మాజీ అధ్యక్షులు బూడిద ప్రవీణ్, దొండ పవన్, దొండ దశరథ, దొండ మల్లేష్, దండబోయిన మధు తదితరులు పాల్గొన్నారు.




# కూన అజయ్ మృతి బాధాకరం

**- విద్యుత్‌ఘాతంతో మృతి చెందిన అజయ్ కుటుంబాన్ని ప్రభుత్వం పరంగా ఆదుకోవాలి**

**- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి**



**దేవరకొండ, జూలై 12(వార్త వేదిక సూర్య):** చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామం సమైఖ్య నగర్ కాలనీకి చెందిన కూన అజయ్ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. గొల్లపల్లి గ్రామం సమైక్య నగర్ లో విద్యుత్ ఘాతంతో మృతి చెందిన అజయ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఘాతంతో మృతి చెందిన అజయ్ కుటుంబాన్ని ప్రభుత్వం పరంగా ఆదుకోవాలి ఆయన కోరారు.అజయ్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు

# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ సర్పంచ్ జీవన్ భకత్



**దేవరకొండ,జూలై 12(వార్త వేదిక సూర్య):** మండలం దాసర్లపల్లి గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ జీవన్ భగత్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరాలనే ఉద్దేశంతో దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్ 5 లక్షల రూపాయల నిధులతో ఇందిరమ్మ మంజూరు చేస్తున్నాం న్నారు. కాంగ్రెస్ సర్కార్ రైతన్నలకు వెన్నంటే ఉందని రైతు భరోసా ద్వారా రైతన్నల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేయడం జరిగిందని రైతు మొఖంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు. జరుగుతుంది గత ప్రభుత్వం ఏ ఒక్కరికి కూడా ఇండ్లు మంజూరు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జీవన్ భకత్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# శివరాత్రి రాహుల్ కుటుంబ సభ్యులకు పరామర్శించిన వడ్త్య రమేష్ నాయక్

**దేవరకొండ, జూలై 12(వార్త వేదిక సూర్య):** దేవరకొండ పట్టణంనికి చెందిన శివరాత్రి రాజేష్ గారి కుమారుడు రిటైర్డ్ టీచర్ విజయ్ గారి మేనవడు శివరాత్రి



రాహుల్ గారు ఇటివలే బ్రెయిన్ స్ట్రోక్ మరణించారు వారి కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# చట్లపర్తి రాంరెడ్డి మృతి బాధాకరం

**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ, జూలై 12(వార్త వేదిక సూర్య):**

గుడిపల్లి గ్రామానికి చెందిన చట్లపర్తి రాంరెడ్డి మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్



రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం హైదరాబాద్ బైరామల్ గూడాలో రాంరెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొని రాంరెడ్డి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి, గోలి గిరి, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి 25 కేజీల బియ్యం అందజేత

**మోత్కూరు, జూలై 12(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం పనకబండ గ్రామానికి చెందిన లోతుకుంట ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. నిరుపేద కుటుంబ మైన ఎల్లమ్మ కుటుంబానికి స్థానికు డైన భా.జ.పా. మండల ఉపాధ్య క్షుడు రాధారపు మల్లేశం (ఆర్.ఎం .ఎస్ పేరుతో) పంపించిన 25 కేజీల బియ్యాన్ని శనివారం నాడు స్థానికులు ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పైళ్ళ సతీష్, నల్లపోగుల వెంకటేష్, బత్తిని సతీష్, బత్తిని జయరాములు, యాదగిరి, ఎల్లయ్య , లచ్చయ్య, నాగార్జున పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రులు

**నల్లగొండ, జూలై 12 (వార్తా వేదిక సూర్య):** పొరపాటుగా ప్రమాదాలు చేస్తే అవసరమైతే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసేలా భవిష్యత్తులో చర్యలు చేపట్టనున్నమని, రాష్ట్ర రవాణా, బీసీ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వాహనాల వెనకవైపు రిఫ్లెక్టర్ రేడియం స్టిక్కర్లను తప్పనిసరిగా వేసుకునే విధంగా జీవో తీసుకురానున్నమని,అలాగే డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు ఆయన తెలిపారు. శనివారం మంత్రి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని దండంపల్లి




వద్ద 8 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ..నిర్లక్ష్యంగా వాహనం నడపడం, వాహనం ఫిట్నెస్ లేకపోవడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని తగ్గించేందుకు ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ ఉపయోగపడుతుందని అన్నారు.మనిషికి జబ్బు చేసినప్పుడు సీటీ స్కాన్ తీసిన విధంగానే ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లో సాంకేతిక పరికరాల సహాయంతో సుమారు 15 అంశాలలో వాహనం రోడ్డుపై తిరిగేందుకు పనికి వస్తుందా లేదా అన్నది నిర్ధారిస్తుందని తెలిపారు. రవాణా రంగంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకురావాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, ఇందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కొక్కటి 8 కోట్ల రూపాయల వ్యయంతో 17 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు రవాణా శాఖ ద్వారా స్క్రాపింగ్ పాలసీని తీసుకువచ్చామని, ఏటీసీ






వల్ల ప్రతి వాహనం వాహన సారధి పరిధిలోకి వచ్చే విధంగా తెలంగాణను వాహన సారధిలో భాగస్వామ్యం చేశామని, ట్రాఫిక్ అవేర్నెస్ లో భాగంగా ట్రాఫిక్ అవేర్నెస్ క్యాంపుల నిర్వహణ, పాఠశాలల్లో విద్యార్థులకు క్లబ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో డ్రైవింగ్ లైసెన్స్ టెస్ట్ లను ఆటోమేటిక్ గా నిర్వహించి ఆ టెస్ట్‌లో పాస్ అయితేనే డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని, పాశ్చాత్య దేశాల మాదిరిగానే తెలంగాణలో సైతం ఎవరైనా నిబంధనలు అతిక్రమించితే జరిమానా విధించడమే కాకుండా పొరపాటున వాహన ప్రమాదం చేసినట్లయితే అవసర మైతే వారి లైసెన్స్ రద్దు చేసేలా చర్యలు చేపట్టనున్నామని వెల్లడించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు వలన 20 నెలల్లో 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని ,నల్గొండ జిల్లాకు 70 ఈ బస్సులు ఇవ్వగా, 10 బస్సులు నార్కెట్ పల్లికి,తక్కినవి ఇతర ప్రాంతాలకు తిప్పనున్నట్లు వెల్లడించారు. నార్కెట్ పల్లికి 80 కొత్త బస్సులు కావాలని, అలాగే నార్కెట్పల్లి కి నూతన డిపో ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని రవాణా శాఖ మంత్రితో విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ.. వాహనాల ఫిట్నెస్ సరిగా లేకుంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రమాదాల నివారణలో భాగంగా నల్గొండ జిల్లాలో ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం సంతోషమని, జిల్లా యంత్రాంగం తరపున ఏటీసీకి అవసరమైన సహకారం ఇస్తామని తెలిపారు. జిల్లా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శ్రీవాణి మాట్లాడుతూ.. మాన్యువల్ గా కాకుండా మిషన్ ద్వారా వాహనాలను పరీక్షించే అవకాశం ఏ టి సి ద్వారా ఉందని తెలిపారు.

నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రవాణా శాఖ కమిషన్ చంద్రశేఖర్, విశ్రాంత ఆర్టీవో మోహన్ రెడ్డి ,ఆర్టీఓ మెంబర్లు రాజిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలు వాయిదా వేయడానికే బిసిలకు రిజర్వేషన్ డ్రామా..!

- **బిసిలకు రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు**
- **కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో పేర్కొన్న ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు**
- **బీసీ ఉపకులాల వర్గీకరణ ఊసే లేదు**
- **ఎంబిసిలకు మంత్రి వర్గం ఏర్పాటు ఏమైంది**
- **బీసీ బిల్లు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఘరానా మోసం చేస్తుంది. అఖిలపక్షం పెట్టకుండా ఏకపక్షంగా చేయడం బీసీలను అన్యాయం చేయడమే**
- **బిల్లు ఆమోదం కోసం కేంద్రం వద్ద రేవంత్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదు**
- **గతంలో బీహార్,రాజస్థాన్,కేరళ లో ఇలాంటి జీఓలు ఇస్తే కోర్టుల్లో నిలబడలేదు.**
- **తొమ్మిదో షెడ్యూల్ లో పెట్టకుండా 70 శాతం రిజర్వేషన్లు ఎలా అమలవుతాయి? 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి, అప్పటివరకు వదిలి పెట్టే ప్రసక్తే లేదు.**
- **ఏం ఒరగ పెట్టారని పాలాభిషేకాలు**
- **దేవరకొండలో విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, రమావత్ రవీంద్ర కుమార్**



**దేవరకొండ, జూలై 12(వార్త వేదిక సూర్య):**

స్థానిక ఎన్నికలను వాయిదా వేయడానికే బిసిలకు రిజర్వేషన్ డ్రామా అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసిలకు రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు అని ఆయన అన్నారు.కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో పేర్కొన్న ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు అని ఆయన గుర్తు చేశారు.బిసి ఉపకులాల వర్గీకరణ ఊసే లేదు అని తెలిపారు.ఎంబిసి లకు మంత్రి వర్గం ఏర్పాటు ఏమైంది అని అడిగారు.బీసీ బిల్లు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఘరానా మోసం చేస్తుంది. అఖిలపక్షం పెట్టకుండా ఏకపక్షంగా చేయడం బీసీలను అన్యాయం చేయడమే అని ఆయన అన్నారు.బిల్లు ఆమోదం కోసం కేంద్రం వద్ద రేవంత్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదు అని ఆయన తెలిపారు. గతంలో రాజస్థాన్, కేరళ, బీహార్‌లో ఇలాంటి జీఓలు ఇస్తే కోర్టుల్లో నిలబడలేదు అని ఆయన తెలిపారు. తొమ్మిదో షెడ్యూల్‌లో పెట్టకుండా 70 శాతం రిజర్వేషన్లు ఎలా అమలవుతాయి? 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి, అప్పటివరకు వదిలి పెట్టే ప్రసక్తే లేదు అని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణలో 20 నెలలు గడుస్తున్నా కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా బీసీలను మోసం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.

కేంద్ర ప్రభుత్వం చట్టం చేస్తే బీసీ రిజర్వేషన్ అమలవుతుందని రేవంత్ రెడ్డి కి కూడా తెలుసని, అయినారాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తో బీసీ రిజర్వేషన్లు ఎలా సాధ్యమన్నారు. తెలంగాణలో ఇప్పటికే 56 శాతం రిజర్వేషన్లు అమలులో వుంది. బీసీ డిక్లరేషన్ సభలో బిజెపి గానీ కేంద్ర ప్రభుత్వం పేరు ఎత్తకుండా సుప్రీం కోర్టు గోడలు బద్దలు కొట్టి అయినా బీసీ రిజర్వేషన్లు తెస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం మీద నెట్టేస్తూ బీసీలను మోసం చేస్తుందన్నారు. తెలంగాణ బిసి ప్రజలు, బీసీ మేధావులు అన్నీ గమనిస్తున్నారు. బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. ఎంబిసిలకు మంత్రిత్వ శాఖ కేటాయిస్తామని, బిసిలలో ఉప కులాలకు రిజర్వేషన్లు ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ పార్టీ...ఇవి కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదు కదా..ఇది చేయలేని రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల కపట నాటకం ఆడుతూ పాలాభిషేకాలు చేసుకోవడం ఎంతవరకు సబబమని విమర్శించారు. ఏం సాధించారని పాలాభిషేకాలు చేసుకుంటున్నారని, స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయడానికి రేవంత్ అమలుకు సాధ్యం కానీ విధంగా నడుచుకుంటూ బీసీ రిజర్వేషన్ల పేరుతో కాలయాపన చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ విమర్శించారు. విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు టీవీన్ రెడ్డి, వెలుగురి వల్లపు రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ముక్కమల్ల బాలయ్య,మాజీ వైస్ ఎంపీపీలో చింతపల్లి సుభాష్, ఆర్వపల్లి సరిత నరసింహ, గాజుల ఆంజనేయులు, మాధవరం జనార్ధన్ రావు,నీల రవికుమార్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, రాయినబోయిన శ్రీను, బొడ్డుపల్లి మహేందర్, అరెకంటి రాములు, కేతావత్ శంకర్ నాయక్, ఎర్ర యాదగిరి, సత్యనారాయణ, కడారి సైదులు, గోసుల శివ, కర్నాటి రవి,శిమర్ల కృష్ణ, రమావత్ తులసిరామ్, గుండాల వెంకట్, ఆడారపు హరికృష్ణ మైనంపల్లి ప్రవీణ్ శ్రీశైలం, వడ్త్య గణేష్,నార్య నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# బీసీల విషయంలో కాంగ్రెస్, బిజెపిలు రెండు తోడు దొంగలే

**టిఆర్ఎస్ మండల యువజన ప్రధాన కార్యదర్శి కర్ణకంటి రజినీకాంత్**



**దేవరకొండ, జూలై 12(వార్త వేదిక సూర్య):** బీసీలను మోసం చేయడంలో కాంగ్రెస్, బిజెపిలు రెండు తోడు దొంగలని టిఆర్ఎస్ మండల యువజన ప్రధాన కార్యదర్శి కర్ణకంటి రజినీకాంత్ విమర్శించారు. భారత ప్రభుత్వం 1992 పంచాయతీ రాజ్ చట్టం ద్వారా అప్పటివరకు కొన్ని వర్గాలకు స్థానిక సంస్థల లో రిజర్వేషన్ లేని వారిని 50% ఉన్న రిజర్వేషన్ శాతం పెంచకుండా ఒక వర్గాన్ని సంతృప్తి పరచడం కోసం వారికి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించి ఆనాడు బీసీలకు ఉన్న రిజర్వేషన్లు తగ్గించారు. స్థానిక ఎన్నికల్లో కొన్ని వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలని తహతహలాడిన ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం మరి సాధారణ ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం అనే అంశాన్ని విస్మరించింది.

అదేవిధంగా ఆ విధంగా ప్రారంభమైన బీసీల రిజర్వేషన్లు నానాటికి తగ్గుతూ రావడం జరిగింది. ఈనాడు బీసీల మీద ప్రేమ వెలకపోస్తున్న బిజెపి ప్రభుత్వ పెద్దలు ఆనాడు అధికారంలోకి వచ్చాక బీసీల రిజర్వేషన్ల కోసం ఎటువంటి చర్యలు తీసుకోకుండా వారు కూడా పాత పద్ధతిని అనుసరించారు.

2010 ఇంద్రసాహానికేసు సందర్భంగా బీసీల ప్రస్తావన వచ్చినప్పుడు కేంద్రం రాష్ట్రంలో అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ పెద్దలు బీసీల రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ చేసి బీసీల రిజర్వేషన్ శాతం పెంచటం కోసం ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఈనాడు బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని కపట ప్రేమ వోలక పోస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అన్ని రంగాల్లో కల్పించాలని కోర్టులు, చట్టాలు, కేసులని కుంటి సాకులు చెబుతూ బీసీలకు అన్యాయం చేయాలని చూస్తే రాబోవు స్థానిక ఎన్నికలు మరియు ఇతరత్రా ఎన్నికల్లో బీసీ సమాజం కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పటం ఖాయమని తెలిపారు.

అదేవిధంగా బీసీల రిజర్వేషన్లపై బిజెపి నాయకులకు చిత్తశుద్ధి ఉంటే బీసీల రిజర్వేషన్ల కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రాజ్యాంగ సవరణ చేయించి ఐనా బీసీలకు జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో రిజర్వేషన్లు సాధించాలని డిమాండ్ చేశారు. లేకుంటే బీసీలపై బిజెపి వాళ్లది కూడా కపట ప్రేమని తెలిపోతుంది అని పేర్కొన్నారు.






# ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన మంత్రులు

**నల్లగొండ,జూలై 12 (వార్తా వేదిక సూర్య):** నల్లగొండ జిల్లా కేంద్రంలోని బస్ స్టేషన్ లో ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ,పొన్నం ప్రభాకర్ ,శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి లు ప్రారంభించారు. నల్గొండ జిల్లాకు 40 బస్సులు రాగా,శనివారం 10 బస్సులకు జెండా ఊపి మంత్రులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆర్టీసీ బస్ స్టేషన్ నుండి ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ వరకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బస్సు నడిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,ఎంఎల్ఏలు బత్తుల లక్ష్మారెడ్డి,వేముల వీరేశం, కుందూరు జై వీర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## ఆర్థికసహాయం అందజేత

**తుర్కపల్లి, 12 జులై (వార్త వేదిక సూర్య):** తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పుట్ట ఐలయ్య ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి పల్లె పహాడ్ మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పుట్ట కృష్ణ, పుట్ట మల్లేష్,పుట్ట ఆంజనేయులు,జర్నలిస్టులు పెండెం రవి, ఆరే నరసింహులు, ఇంద్రయ్య పాల్గొన్నారు

## గంధమల్ల రిజర్వాయర్ సర్వే పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి

**తుర్కపల్లి, 12 జులై (వార్త వేదిక సూర్య):** తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో శనివారం గంధ మల్ల రిజర్వాయర్ సర్వే పనులను నిర్వహించారు ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ సర్వేను పారదర్శకంగా



నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేశనాయక్ ,ఆర్ ఐ జహంగీర్, డీజీ శైలేందర్, ఏ ఈ ఈ బికు ,సాయిరాం, చైతన్య, దివ్య, సర్వే శ్రీనివాస్, ఎస్ఐ తక్యుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## బోనాల జాతర చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే తీగుళ్ళ పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్ జూలై 12(వార్త వేదిక సూర్య)**
బోనాల పండుగను ఘనంగా జరుపుకోవాలని మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు. శనివారం తన క్యాంప్



కార్యాలయంలో ఆలయ కమిటీ సభ్యులకు ప్రభుత్వం అందించే బోనాల చెక్కులను పంపిణీ చేశారు. ప్రజలకు 212 అలయాలకు చెక్కులు అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్పొరేటర్లు కంది శైలజ శ్రీకాంత్, డాక్టర్ హేమ సామల, లింగాని లక్ష్మి ప్రసన్న శ్రీనివాస్, రాసూరి సునిత బిఆర్ఎస్ నాయకులు రాజేష్, పాకసాయి, తదితరులున్నారు.

## సౌత్ అండ్ పార్క్ కాలనీలో ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవం

**ఎల్ బి నగర్, 12 జులై (వార్త వేదిక సూర్య):** నాగోల్ డివిజన్ పరిధిలోని సౌత్ ఎండ్ పార్క్ కాలనీ నందు నూతనంగా నెలకొల్పిన ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మరియు స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎప్పుడు



చదువులతో కుస్తీ పడే యువత మానసిక పునరుత్తేజానికి వ్యాయామం అవసరం. ప్రతిరోజూ క్రమం తప్పకుండా రోజుకు కనీసం అరగంట సేపు వ్యాయామం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి మరియు కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చెర్లపాలెం వాసి నాగయ్యకు కేయూ డాక్టరేట్

**తొర్రూర్, జూలై 12 (వార్త వేదిక సూర్య):** తొర్రూర్ మండలంలోని చె ర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు నాగయ్య వరంగల్ లోని కాకతీయ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ సాధించారు. తాజాగా వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యా లయంలో నిర్వహించిన విశ్వవిద్యాలయ 23వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా నాగయ్య డాక్టరేట్ అందుకున్నారు. తెలుగు విభాగంలో ప్రొఫెసర్ పంతంగి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో 'శిరంశెట్టి కాంతారావు సాహిత్యం- సమగ్ర పరిశీలన 'అనే అంశంపై పరిశోధన నిర్వహించి విజయవంతంగా పీహెచ్ డీ పూర్తి చేశారు.




పలు అంతర్జాతీయ, జాతీయ సదస్సుల్లో పాల్గొని పత్ర సమర్పణలు చేశారు. ప్రాథమిక విద్య స్వగ్రామమైన చెర్లపాలెంలో, ఇంటర్, డిగ్రీ తొర్రూరులో, పీజీ కాకతీయ విశ్వవిద్యాలయంలో పూర్తి చేశాడు. రాయలసీమ విశ్వవిద్యాలయంలో ఎంఈడీ చదివారు. పీహెచ్ డీ పట్టా అందుకోవడం తనకెంతో ఆనందాన్నిచ్చిందని, తన పరిశోధనకు తగ్గ గుర్తింపు లభించిందని నాగయ్య తెలిపారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, స్థానికులు ఆయనను అభినందించారు.

# ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి

### కుమ్మరి కుంటపై రోడ్డు సమస్యను పరిశీలన
### ఎం.పీ సహాయంతో 12 కోట్ల రూ అభివృద్ధి పనులు
### మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్

**ఎల్ బి నగర్, జూలై 12(వార్త వేదిక సూర్య)**
హయత్ నగర్‌లో దీర్ఘకాలికంగా ఉన్నటువంటి కుమ్మరి కుంట పై రోడ్డు సమస్యను శనివారం మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డితో కలిసి పరిశీలించడం జరిగింది.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సహాయంతో గత సంవత్సర కాలంగా హయత్ నగర్ డివిజన్లో దాదాపు 12 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, ముఖ్యంగా సూర్య నగర్ కాలనీ ప్రధాన రోడ్డు మార్గం, ముదిరాజ్ కాలనీ నుండి జైస్వాల్ ఫర్నిచర్ వరకు, గాయత్రి నగర్ కాలనీ నుండి ఇన్ఫర్మేషన్ కాలనీ వరకు, దత్తాత్రేయ కాలనీ మరియు వివిధ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఈటెల రాజేందర్ స్వయంగా జోనల్ కమిషనర్ కి ఫోన్ చేసి మరి హయత్ నగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, అదేవిధంగా హయత్ నగర్ డివిజన్లో దీర్ఘకాలికంగా ఉన్నటువంటి కుమ్మరి కుంట పై రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు గత నాలుగున్నర సంవత్సరాలుగా జిహెచ్ఎంసి.మరియు ఇరిగేషన్ అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది, స్టాండింగ్ కమిటీలో కూడా ఈ యొక్క అంశంపై చర్చించడం జరిగిందని కావున వీలైనంత త్వరగా కుమ్మరి కుంట కట్టపై రోడ్డు నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఈటల కు విజ్ఞప్తి చేశారు, కుమ్మరి కుంట పై రోడ్డు మార్గం కేవలం హయత్ నగర్ డివిజన్‌లో ఉన్నటువంటి దాదాపు 30 కాలనీవాసులకు మాత్రమే కాకుండా బి.ఎన్.రెడ్డి మీదుగా నాగార్జునసాగర్ హైవే వేలు కనెక్టివిటీ రోడ్డు మార్గం కావడంతో లక్షలాదిమందికి ఉపయోగ



కరంగా మారుతుందని వారు వివరించారు. అనంతరం ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ...

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ విశ్వనగరమని హైటెక్ సిటీని చూపుతూ అభివృద్ధి సాధించామని గొప్పలు చెబుతుందే తప్ప నగర శివారు ప్రాంతాల కాలనీల్లో కూడా మౌలిక వసతులైన రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. హైదరాబాద్ శివారులో కొత్తగా విస్తరించిన కాలనీల్లో గానీ, బస్తీలల్లో గానీ సమస్యలు చూస్తే గుండె తరుక్కుపోతుందన్నారు. రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి వ్యవస్థ లేకపోవడంతో కాలనీల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.

వర్షాకాలంలో వరదలకు ఇళ్లు మునిగిపోతున్నాయి తప్ప వరదలను తరలించేందుకు సరైన స్ట్రామ్ వాటర్ డ్రైన్లు ఏర్పాటు చేయడం లేదు అని వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో హయత్ నగర్, మనసురాబాద్, నాగోల్ డివిజన్లల్లో సరైన డ్రైనేజీ, రోడ్లు, స్ట్రామ్ వాటర్ డ్రైన్ లేకపోవడంతో సమస్యలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. నగర శివారు కాలనీలు, బస్తీల్లో కూడా మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతు లక్షలాది మంది నివాసముంటున్న దాదాపు 30 కాలనీల ప్రజలు రాకపోకలు సాగిస్తున్న ప్రధాన రోడ్డులో కూడా కనీసం రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయలేదన్నార, హయత్ నగర్ కుమ్మరికుంట మధ్య ఉన్న 80 నుండి 100 పీట్ల ముఖ్యమైన రోడ్డును పునరుద్ధరించేందుకు దాదాపు రూ.6 కోట్లతో త్వరలోనే నిర్మాణ పనులు చేయిస్తానని హామీనిచ్చారు. హయత్ నగర్ డివిజన్లో కూడా ప్రధానమైన డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని నిర్మాణ పనులకు ప్రతిపాదనలు సిద్ధం కామని, మంజూరు అనంతరం పనులు ప్రారంభిస్తామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు సామ రంగా రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, ఎల్. బి. నగర్ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, నాయకులు, ఆయా కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 22,23 తేదీల్లో GMPS జిల్లా 3వ మహాసభలు

**భువనగిరి,12 జులై (వార్త వేదిక సూర్య):**
రాయిగిరి లింగ బసవ గార్డెన్ జూలై 22,23 తేదీలలో జరిగే గొర్రెలు,మేకల పెంపకందారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు పిలుపునిచ్చారు.శనివారం భువనగిరిలోGMPS జిల్లా కమిటీ సమావేశం దయ్యాల నర్సింహ్మ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలకు గొల్ల,కురుమలు గొంగళ్ళు,డోలు,తాళం,గజ్జలు ధరించి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.గొల్ల, కురుమలు, గొర్రెల మేకల పెంపకందారులు తమ సమస్యల పరిష్కారానికై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.గొర్లు మేకలకు మేత,నీరు, వైద్యం,గొర్రెలకు భీమా,గొర్ల కాపరులకు 50సం. లకు పింఛన్లు, సబ్సిడీ రుణాలు,ఎక్స్గ్రేషియో,చదువుకున్న యువతీ,యువకులు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గొల్ల కుర్మల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక సంఘం గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం %+వీూ% అని కొనియాడారు.రెండో విడత గొర్ల పంపిణీ నగదు బదిలీ ద్వారా అమలు చేస్తామని కామారెడ్డి బిసి డిక్లరేషన్ కాంగ్రెస్ మేనిఫెస్టో




15,16 పేజిలలో రెండు లక్షల నగదు బదిలీ అధికారంలోకి వచ్చిన మూడు నెలలలో చేస్తామని హామీ ఇచ్చిన హామీని అధికారం చేపట్టి 18 నెలలు అయినా అమలు చేయలేదని విమర్శించారు.రోగాలతో గొర్లు మేకలు చనిపోతున్నాయని ప్రభుత్వం నుండి ఎలాంటి మందులు అందడం లేదని అన్నారు.సంవత్సరానికి మూడుసార్లు నట్టల మందు వేస్తామని చెప్పి రెండు సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు నట్టల మందులు వేయలేదని అన్నారు.వెంటనే ప్రభుత్వం మందులు ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జూలై 22,23 తేదీలలో రాయగిరిలో జరుగు జిల్లా మహాసభలకు,సొసైటీ అధ్యక్ష,కార్యదర్శులు,గొల్ల కురుమలు భారీ సంఖ్యలో హాజరు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డైరెక్టర్, GMPS జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహ్మ,జిల్లా అధ్యక్షులు దయ్యాలనర్సింహ్మ,ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం,సహాయ కార్యదర్శులు కొండె శ్రీశైలం,బుగ్గ చంద్రమౌళి, చేగూరి నర్సింహ్మ,గంగదేవి జంగయ్య,కసరబోయిన చంద్రయ్య, దేవునూరి బాలయ్య,పాక జహంగీర్,నారి మల్లేశం,కడెం బీరప్ప, క్యాసాని నవీన్,బీమగోని బాలరాజు పాల్గొన్నారు.

# మైలార్దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత తనిఖీలు

### - కాటేదాన్‌లో లాడ్జిలు, హెూటల్స్, వాహనాలపై పోలీసుల ఆకస్మిక దాడులు

**మైలర్‌దేవ్‌పల్లి 12 జులై (వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్: మైలార్దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు విస్తృత స్థాయిలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. కాటేదాన్ ప్రాంతంలోని లాడ్జిలు, హెూటల్స్, లారీ పార్కింగ్ ప్రాంతాలు, ఇతర అనుమానిత ప్రదేశాలలో పోలీస్ బృందాలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనుమానిత వాహనాలను ఆపి, వాటి ధ్రువపత్రాలను సమీక్షించారు. సరైన పత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.ఈ తనిఖీల్లో ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనుమానిత వాహనాలను ఆపి, వాటి ధ్రువపత్రాలను సమీక్షించారు. సరైన పత్రాలు లేని వాహనాలను



స్వాధీనం చేసుకున్నారు. అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్ గారి



పర్యవేక్షణలో ఈ తనిఖీలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో మైలార్దేవ్‌పల్లి ఇన్స్పెక్టర్ నరేందర్, ట్రాఫిక్ ఎస్సై, లా అండ్ ఆర్డర్ ఎస్సైలు, ఇతర స్పెషల్ పోలీస్ బృందాలు పాల్గొన్నారు. ఈ తనిఖీల ద్వారా అనుమానాస్పద కార్యకలాపాలను అరికట్టే దిశగా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

# ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్ కుమారుడు ముకుల్

**సికింద్రాబాద్, 12 జులై (వార్త వేదిక సూర్య):**
శ్రీగణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సౌజన్యంతో బోయిన్ పల్లి పెన్షన్ లైన్ లో ఇటీవల కంటి పరీక్షలు చేయించిన వారిలో అవసరమైన 153 మందికి ఈరోజు పెన్షన్ లైన్ లోని వాలీబాల్ గ్రౌండ్ లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ గారి కుమారుడు, శ్రీగణేష్ ఫౌండేషన్ నిర్వాహకులు ముకుల్ ఆధ్వర్యంలో కళ్ళజోళ్ళ పంపిణీ చేపట్టడం జరిగింది. కళ్ళజోళ్ళ పంపిణీ అనంతరం ముకుల్ మాట్లాడుతూ సమాజ సేవతోనే సంతృప్తి వస్తుందని, మా నాన్నగారు చెప్పిన బాటలోనే పేద ప్రజలకు సహాయం చేయాలని నిర్ణయించు కున్నానని, మా నాన్నగారు స్థాపించిన శ్రీగణేష్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, ఇటీవల మెగా హెల్త్ క్యాంప్




నిర్వహించి కంటి పరీక్షలు నిర్వహించామని, వారిలో అవసరమైన వారికి ఈరోజు కళ్ళజోళ్ళ పంపిణీ చేపట్టామని, కళ్ళ ఆపరేషన్ అవసరమైన వారికి కూడా ఇటీవల కొంతమందికి ఆపరేషన్ చేయించామని, మిగతా వారికి కూడా ఆపరేషన్ అవసరమైతే చేపించడానికి సిద్ధంగా ఉన్నామని, మా శ్రీగణేష్ ఫౌండేషన్ కు సహకరిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులకు కూడా కృతజ్ఞతలు తెలుపుతున్నానని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్, మారుతి గౌడ్, బల్వంత్ రెడ్డి, బంగారు సదానంద్ ,గుడ్డు తదితరులు పాల్గొన్నారు.

# మా గోదావరి ఇసుక మాకే కావాలి

### నిరవదిక సమ్మె చేస్తున్న చెన్నూర్ ట్రాక్టర్ ఓనర్స్ మరియు డ్రైవర్స్
### సంగీభవం తెలిపిన బిఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గ ఇంచార్జ్ రాజా రమేష్

**చెన్నూర్, జూలై 12. (వార్త వేదిక సూర్య):**
చెన్నూర్ పట్టణ కేంద్రము లో గత 7 రోజులుగా సమ్మె చేస్తూన్నప్పటికి ఎంత మంది అధికారులకు విన్నపించిన గోడు పట్టించుకోవడం లేదని ట్రాక్టర్ ఓనర్ అసోసియేషన్ మండిపడ్డారు. చెన్నూర్ గడ్డ నుండి మంత్రి గా మైనింగ్ శాఖకి ఉన్నప్పటికీ ఈ సమస్య ను మంత్రి పట్టించుకోవడం లేదని వాపోయారు, ఇప్పటికైనా మంత్రి వివేక్ స్పందించి 2రోజులల్లో సమస్య పరిష్కరించాలని లేదంటే వారికీ మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గం అడుగడుగునా వాళ్లకు అండగా ఉంటుందని, చెన్నూర్ నియోజకవర్గ ఇంచార్జి డా, రాజా రమేష్ హేచ్చరించారు. వివేక్ ఎన్నికలో ఇచ్చిన హామీలను విస్మరించి, ఈరోజు మాట మార్చి ట్రాక్టర్ ఓనర్స్ ని చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు, ప్రతి రోజులు వందలాది లారీలు తరాలిపోతుంటే స్థానికం గా ఉన్నటువంటి మాకు ఈ



దౌర్భగ్యం ఏంటని మంత్రి ని ప్రశ్నించారు,

ఇప్పటికైనా స్థానిక మంత్రి స్పందించి. వెంటనే ఎలాంటి షరతులు లేకుండా, ట్రాక్టర్‌లకు ఇసుక ఇవ్వాలని ఒకవేళ అలా చెయ్యని, వెడల తప్పకుండ ట్రాక్టర్ ఓనర్స్ ఏ పిలుపు నిచ్చిన దాన్ని, బాల్క సుమన్ నాయకత్వం లో బిఆర్ఎస్ పార్టీ నాయాకులుగా ముందుండి వాళ్లకు న్యాయం జరిగేంత వరకు ఊరుకునే ప్రసక్తే లేదని హేచ్చరించారు.

## నాగపూర్ గ్రామ రైతులకు దుర్గం అశోక్ ఆర్థిక సహాయం

**చెన్నూర్, జూలై 12 (వార్త వేదిక సూర్య):** చెన్నూర్ మండలం నాగపూర్ గ్రామంలోని రైతులందరికీ భూములు గోదావరి వోడ్డు నుండి గ్రామం వరకు ఉంటాయి సుమారు 1200 ఎకరాలకు అందరికీ కలిపి ఒకే ఒక రోడ్డు ఉంటుంది. ఆ రోడ్డు వర్షాకాలం వచ్చిందంటే మందు బస్తాలు తీసుకెళ్లడానికి, ఎమ్మెల్యే ఎలక్షన్ లప్పుడు వివేక్ వెంకటస్వామి గోదావరి వరకు రోడ్డు వేపించే బాధ్యత నాదే అన్నారు. ఆ తర్వాత ఎంపీ ఎలక్షన్లకు కూడా అదే రకమైన హామీ ఇచ్చారు. ఆ హామీలన్నీ బూటకమయ్యాయని, మోసపోయమని, తెలుసుకొని ఆ గ్రామ ప్రజలు అక్కడి రైతులు అందరూ కలిసి తల కొన్ని రూపాయలను జమ చేసి రోడ్డు వారే వేసుకోవడానికి నిర్ణయించుకున్నారు. అందులో కొంత



నగదు కష్టమైతుందని, బిజెపి చెన్నూర్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం అశోక్ ని కోరగా వారు వచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించి అండగా ఉంటానని చెప్పి వారికి, వారికి కొంత నగదును ఇచ్చి వారు జమ చేసిన రూపాయల్లో కలపండని, ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నూరు మండల అధ్యక్షుడు బుర్ర రాజశేఖర్ గౌడ్, భూత్ అధ్యక్షులు సాయి, అన్నల మల్లేష్, సత్యం, శీను, ఆలం బాపు, కుదుదల రాజన్న, దుర్గం రాజబాబు, మంత్రి రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అవతార్ లాంటి టెక్నాలజీ ప్రవేశ పెడతా : శంకర్



ప్రస్తుతం తన మార్క్ సినిమా కోసం ఎదురుచూస్తున్నారు డైరెక్టర్ శంకర్. ఇటీవల ఆయన తెరకెక్కించిన రెండు సినిమాలు ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల అంచనాలను అందుకోలేకపోయాయి. ఇందులో గేమ్ ఛేంజర్ లాంటి సినిమాలు ఉండడంతో విమర్శలు ఎదుర్కొన్నారు. ఇప్పుడాయన తన తదుపరి ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. దాని వివరాలు పంచుకున్నారు. అది భారతదేశం గర్వించే సినిమా అవుతుందన్నారు. తాజాగా జరిగిన ఓ కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. లక్ష కాపీలు అమ్ముడైన 'వేల్పారి' అనే నవల గురించి మాట్లాడారు. దీని ఆధారంగా ఆయన తన కలల ప్రాజెక్ట్‌ను తెరకెక్కించనున్నట్లు తెలిపారు. ఒకప్పుడు నా డ్రీమ్ ప్రాజెక్ట్ 'రోబో'. ఇప్పుడు 'వేల్పారి'. భారీ బడ్జెట్‌తో ఇది రానుంది. ఇప్పటివరకూ చేసిన అతిపెద్ద చిత్రాల్లో ఇది ఒకటి అవుతుంది. దీనికి భారీ స్థాయిలో కాస్ట్యూమ్స్, ఆర్ట్ డిజైన్స్, టెక్నాలజీ అవసరం ఉంది. 'గేమ్ ఆఫ్ థ్రోన్స్', 'అవతార్' వంటి చిత్రాలకు ఉపయోగించిన సాంకేతికను పరిచయం చేయనున్నాను. ప్రపంచమంతా దీన్ని గుర్తిస్తుంది. త్వరలోనే నా కల నిజం కావాలని కోరుకుంటున్నాను' అని శంకర్ తెలిపారు. భారీ అంచనాల నడుమ శంకర్ కమల్‌హాసన్ కాంబోలో తెరకెక్కిన 'ఇండియన్ 2' నిరాశను మిగిల్చింది. దాని తర్వాత రామ్‌చరణ్ హీరోగా 'గేమ్ ఛేంజర్'ను రూపొందించారు. ఈ ఏడాది సంక్రాంతికి వచ్చిన ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో విజయాన్ని సొంతం చేసుకోలేదు. దీంతో ఆయన తన తదుపరి ప్రాజెక్ట్ కోసం అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దీనికోసం కన్నడ హీరో యశ్‌తో కూడా సంప్రదింపులు జరిపినట్లు వార్తలు వస్తున్నాయి. బాలీవుడ్ నిర్మాతలు కూడా ఇందులో భాగం కానున్నట్లు టాక్ వినిపిస్తోంది.




# పెద్ది నుంచి గౌర్నాయుడు లుక్ విడుదల

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'పెద్ది'. బుచ్చిబాబు సనా దర్శకత్వంలో, గ్రామీణ క్రీడల నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని.. వెంకట సతీష్ కిలారు నిర్మించగా, మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా సమర్పిస్తున్నాయి. కాగా ఈ మూవీలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రలో కనిపించనున్నారు. విజువల్ పరంగా సినిమాకి ప్రత్యేకంగా నిలిచేలా ఆర్. రత్నవేలు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, సంగీతానికి ఎ.ఆర్. రెహమాన్ అందిస్తున్నారు. ఇక రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా 2026 మార్చి 27న ఈ చిత్రాన్ని విడుదల చేయాలని చిత్ర బృందం లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్, ఫస్ట్ లుక్స్‌తో సినిమాపై అంచనాలు కూడా భాగా పెరిగిపోయ్యాయి. అయితే తాజాగా చిత్రబృదం నేడు సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా, ఈ మూవీలో ఆయన పాత్రకు సంబంధించిన పవర్‌ఫుల్ ఫస్ట్ లుక్‌ను 'పెద్ది' చిత్ర బృందం విడుదల చేసింది. ఈ సందర్భంగా విడుదలైన శివరాజ్ కుమార్ ఫస్ట్ లుక్ సినిమాలోని అతని పాత్ర ఎంత బలమైనదో చూపించింది. మందపాటి హ్యాండిల్ బార్ మీసం, గంభీరమైన చూపుతో.. శివరాజ్ కుమార్ లుక్ అదిరిపోయింది. కాగా ఈ మూవీలో ఆయన 'గౌర్నాయుడు' పాత్రలో కనిపించనున్నారు.

# లెనిన్ నుంచి శ్రీలీల ఔట్

అక్కినేని అఖిల్ నటిస్తున్న చిత్రం 'లెనిన్'. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్న సినిమాను , అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై ఈ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్ర షూటింగ్ కూడా జరుగుతోంది. పలు పోస్టర్లను కూడా విడుదల చేసిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే ఈ చిత్రంలో తొలుత టాలీవుడ్ యంగ్ సెన్సేషన్ శ్రీ లీలా ఎంపికైంది. తర్వాత ఏమైందో ఏమో కానీ ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకుంది. శ్రీలీలను లెనిన్ చిత్రం నుంచి తప్పించిన తర్వాత మేకర్స్ షూటింగ్ పనులను మరింతగా వేగవంతం చేశారు. అయితే శ్రీలీలాతో ఇప్పటికే తీసిన ఓ 2 వారాల సీన్లను ఇప్పుడు భాగ్యశ్రీ తో రీషూట్ చేయబోతున్నారని తెలుస్తోంది. శ్రీ లీలా తో తీసిన సీన్స్ అన్నింటిని మళ్లీ చిత్రీకరించ బోతున్నారు. దీంతో టీమ్‌కు మరింత పని భారం పడనుందని అంటున్నారు. కాగా భాగ్యశ్రీ జూలై 16 నుండి షూటింగ్ సెట్స్‌లో జాయిన్ అవుతున్నట్లు.. సమాచారం. ఇక ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్‌గా థమన్ పనిచేస్తుండగా. మాస్ అప్పీల్, స్టైలిష్ కథనంతో అఖిల్ ఈసారి కచ్చితంగా హిట్ కొడతాడా? అన్నది ఆసక్తికరమైన అంశంగా మారింది.



## స్పోర్ట్స్ SPORTS

# కరుణ్ నాయర్ తన స్థానాన్ని నిలబెట్టుకోవాల్సిందే



ఎనిమిదేళ్ల తర్వాత టీమిండియాలోకి తిరిగి వచ్చిన కరుణ్ నాయర్ ఇప్పటివరకు ఇంగ్లాండ్ పర్యటనలో తన బ్యాటింగ్‌తో ఆకట్టుకోలేకపోయాడు. అతనిపై అభిమానులకు చాలా అంచనాలు పెట్టుకున్నారు. కానీ కరుణ్ నాయర్ వాళ్ల ఆశల మీద నీళ్లు చల్లాడు. కరుణ్ నాయర్ ఐదు ఇన్నింగ్స్‌లలో ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేకపోయాడు. ఈ టెస్ట్ సిరీస్‌లో మొత్తం 13 సెంచరీలు నమోదయ్యాయి. అందులో శుభ్‌మన్ గిల్ ఒక డబుల్ సెంచరీ కూడా ఉంది. కానీ కరుణ్ నాయర్ బెస్ట్ స్కోరు కేవలం 40 పరుగులు మాత్రమే. ఈ టెస్ట్ సిరీస్‌లో భారత ఆటగాడు ఐదు ఇన్నింగ్స్‌లలో కేవలం 23.40 సగటుతో 117 పరుగులు మాత్రమే చేశాడు. ఈ రెండు జట్ల మధ్య జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో కరుణ్ నాయర్ ఖాతా కూడా ఓపెన్ చేయలేకపోయాడు. రెండో ఇన్నింగ్స్‌లో 20 పరుగులు చేశాడు. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో కూడా కరుణ్ నాయర్ నుంచి పెద్ద ఇన్నింగ్స్ ఆశించారు. కానీ తను టీమిండియా అభిమానులను నిరాశపరిచాడు. టీమిండియా ఈ మ్యాచ్‌ను 336 పరుగుల తేడాతో గెలిచినప్పటికీ, నాయర్ మొదటి ఇన్నింగ్స్‌లో 31 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 26 పరుగులు మాత్రమే చేశాడు.మూడో టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో అతను 40 పరుగులు చేశాడు.. ఇది ఈ సిరీస్‌లో అతని బెస్ట్ స్కోరు. కరుణ్ నాయర్‌కు వరుసగా ఛాన్సులు వస్తున్నాయి కానీ అతను వాటిని సద్వినియోగం చేసుకోలేకపోతున్నాడు. కరుణ్ నాయర్ టీమిండియాలోకి 8 ఏళ్ల తర్వాత రీఎంట్రీ ఇచ్చాడు. అతను టెస్ట్ క్రికెట్‌లో ట్రిపుల్ సెంచరీ కూడా సాధించాడు. అంతకుముందు ఈ భారత బ్యాట్స్‌మెన్ దేశీయ క్రికెట్‌లో చాలా బాగా రాణించాడు. అతను కర్ణాటక టీం తరపున ఆడి భారీ పరుగులు సాధించాడు. కానీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి వచ్చిన తర్వాత అతని ఫామ్ పడిపోయింది. కరుణ్ నాయర్ అంతర్జాతీయ టెస్ట్ క్రికెట్ గణాంకాల విషయానికి వస్తే.. అతను 9 మ్యాచ్‌లలో 44.63 సగటుతో 491 పరుగులు చేశాడు. అతని బెస్ట్ స్కోరు 303 నాటౌట్. ఇంగ్లాండ్ మీద అతను 6 మ్యాచ్‌లలో 8 ఇన్నింగ్స్‌లలో 62.42 సగటుతో 437 పరుగులు చేశాడు.టీమిండియా తరపున కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఇప్పటివరకు మూడు మ్యాచ్‌లలో 120.20 స్ట్రైక్ రేట్‌తో 601 పరుగులు సాధించాడు. ఇందులో ఒక డబుల్ సెంచరీ, రెండు సెంచరీలు ఉన్నాయి. అంతేకాకుండా, రిషబ్ పంత్ అద్భుతంగా రాణించి ఇంగ్లాండ్ బౌలర్లను ఇబ్బంది పెట్టాడు. అతను రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ సిరీస్‌లో భారత ఆటగాళ్లు యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ కూడా సెంచరీలు సాధించారు. ఈ నేపథ్యంలో కరుణ్ నాయర్ టీమిండియాలో తన స్థానాన్ని నిలబెట్టుకోవాలంటే ఈ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో పెద్ద స్కోరు చేయడం తనకు చాలా ముఖ్యం.

# జో రూట్ ప్రపంచ రికార్డ్

### అత్యధిక క్యాచ్‌లు తీసుకున్న జో రూట్

టెస్ట్ క్రికెట్ చరిత్రలో కేవలం నలుగురు ఆటగాళ్ళు మాత్రమే 200ం క్యాచ్‌లు తీసుకున్నారు. ఇంగ్లాండ్‌కు చెందిన జో రూట్ ఇప్పుడు ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచాడు. అది కూడా రాహుల్ ద్రవిడ్ పేరిట ఉన్న ప్రపంచ రికార్డును బద్దలు కొట్టి.. నంబర్ వన్‌గా నిలిచాడు.లార్డ్స్ వేదికగా భారత్ తో జరిగిన 3వ టెస్ట్ మ్యాచ్‌లో జో రూట్ టీమిండియా బ్యాట్స్ మన్ కరుణ్ నాయర్ ను క్యాచ్ తో పట్టుకున్నాడు. ఈ క్యాచ్ తో టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యధిక క్యాచ్ లు పట్టిన ఫీల్డర్ గా జో రూట్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. గతంలో ఈ రికార్డు భారత మాజీ కెప్టెన్ రాహుల్ ద్రవిడ్ పేరిట ఉండేది. 301 టెస్ట్ ఇన్నింగ్స్‌లలో ఫీల్డింగ్ చేసిన ద్రవిడ్ మొత్తం 210 క్యాచ్‌లు పట్టి ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఇప్పుడు జో రూట్ ఈ రికార్డును బద్దలు కొట్టడంలో విజయం సాధించాడు. జో రూట్ ఇప్పటివరకు 156 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి, 296 ఇన్నింగ్స్‌లలో ఫీల్డింగ్ చేశాడు. ఈ సమయంలో, అతను తీసుకున్న క్యాచ్‌ల సంఖ్య సరిగ్గా 211లి. దీనితో, టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యధిక క్యాచ్‌లు తీసుకున్న ఫీల్డర్‌గా జో రూట్ ప్రపంచ రికార్డు సృష్టించాడు.





# కపిల్ దేవ్‌ను దాటేసిన బుమ్రా

లార్డ్స్ టెస్ట్‌లో జస్ప్రీత్ బుమ్రా భారత ఫాస్ట్ బౌలర్లకు ఇప్పటివరకు కలలో కూడా సాధ్యం కాని దాన్ని నిజం చేశాడు. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కారణంగా రెండో టెస్ట్‌కు దూరంగా ఉన్న బుమ్రా, మూడో టెస్ట్ రెండో రోజు ఉదయం బంతి పట్టుకోగానే ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్‌లపై సునామీలా విరుచుకుపడ్డాడు. అతను ఈ ఇన్నింగ్స్లో 5 వికెట్లు తీయడమే కాకుండా దిగ్గజ బౌలర్ కపిల్ దేవ్ రికార్డును కూడా బద్దలు కొట్టాడు.లార్డ్స్ టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టి, జస్ప్రీత్ బుమ్రా తన కెరీర్‌లో 15వ ఐదు వికెట్ల ఘనతను పూర్తి చేసుకున్నాడు. దీనిలో స్పెషాలిటీ ఏంటంటే.. ఇది విదేశీ గడ్డపై బుమ్రా 13సార్లు ఐదు వికెట్లు తీసిన ఘనతను సాధించాడు. దీంతో అతను కపిల్ దేవ్‌ను వెనక్కి నెట్టాడు. కపిల్ దేవ్ పేరు మీద 12 సార్లు ఐదు వికెట్లను తీసిన ఘనత సాధించిన రికార్డు ఉంది. ఇప్పుడు బుమ్రా విదేశీ గడ్డపై అత్యధిక సార్లు ఐదు వికెట్లు తీసిన భారత బౌలర్‌గా నిలిచాడు.విదేశీ గడ్డపై అత్యధిక ఐదు వికెట్ల ఘనతలు సాధించిన వారిలో జస్ప్రీత్ బుమ్రా టాప్ ప్లేసులో ఉన్నాడు. బుమ్రా తర్వాతి స్థానంలో భారత మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ ఉన్నాడు. అతను విదేశీ గడ్డపై 12 సార్లు ఐదు వికెట్లు తీశాడు. మూడో స్థానంలో భారత అత్యుత్తమ స్పిన్నర్లలో ఒకరైన అనిల్ కుంబ్లే నిలిచాడు.. తను 10 సార్లు ఈ ఫీట్‌ను నమోదు చేసుకున్నాడు. ఇక నాలుగో స్థానంలో టీమిండియా సీనియర్ పేసర్ ఇషాంత్ శర్మ ఉన్నాడు. అతను 9 సార్లు ఈ ఘనతను సాధించాడు.లార్డ్స్ మైదానంలో ఏదో ఒక రికార్డును తమ పేరు మీద నమోదు చేసుకోవాలని ప్రతి క్రికెటర్ కలలు కంటారు. కానీ బుమ్రా ఈ మైలురాయిని చేరుకున్న తర్వాత కూడా చాలా సైలెంటుగా కనిపించాడు. శుక్రవారం ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ సందర్భంగా తన స్పెల్‌లో జోఫ్రా ఆర్చర్‌ను అవుట్ చేసి అతను ఐదు వికెట్లు పూర్తి చేసుకున్నాడు. అది బుమ్రాకు ఆ ఉదయం లభించిన నాలుగో వికెట్. తన అద్భుతమైన బౌలింగ్ సాయంతో భారత్ ఇంగ్లాండ్‌ను 387 పరుగులకే కట్టడి చేసింది.రెండో రోజు ఆట ప్రారంభించిన ఇంగ్లాండ్ 4 వికెట్ల నష్టానికి 251 పరుగులతో ముందుకు సాగింది. జామీ స్మిత్, బ్రైడాన్ కార్స్ హాఫ్ సెంచరీలు సాధించారు. అయితే, ఆ తర్వాత ఇంగ్లాండ్ జట్టు భారత బౌలర్ల ముందు తడబడింది.


Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**